ప్రజలందరికీ రాజ్యాంగ దినోత్సవం శుభాకాంక్షలు. భిన్నత్వంలో ఏకత్వం, ప్రజల హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడటంలో భారత రాజ్యాంగానిదే కీలక పాత్ర. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75వ వసంతంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంలో రాజ్యాంగ నిర్మాతలైన అంబేద్కర్, స్వాతంత్ర సమరయోధుల సేవలను స్మరించుకోవడం మన కర్తవ్యం.

- ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, మాజీ మంత్రి

బుధవారం 27.11.2024

INK OF TRUTH

జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 32 | సంచిక -267 | www.journalistfile.com | పేజీలు 8 | వెల : రూ.5.00

జగన్ కు అదానీ ముడుపుల వ్యవహారం.. ఏసీబీకి ఫిర్యాదు

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) : వైసీపీ హయాంలో అప్పటి సీఎం జగన్ కు అదానీ సంస్థ లంచం ఇచ్చిన వ్యవహారంపై ఏసీబీకి ఫిర్యాదు అందింది. సెంటర్ ఫర్ లిబర్టీ సంస్థ వ్యవస్థాపకుడు నల్లమోతు చక్రవర్తి ఫిర్యాదు చేశారు. జగన్ కు అదానీ సంస్థ రూ. 1,750కోట్ల లంచం ఇచ్చినట్లు అమెరికా ఏజెన్సీ విచారణలో తేలిందని అందులో ఆయన పేర్కొన్నారు. సెకితో అదానీ కంపెనీ ఒప్పందంపై విచారణ జరపాలని.. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

రాజ్యసభ ఉపఎన్నిక షెడ్యూల్ విడుదల

● ఏపీ, ఒడిశా, బంగాల్, హరియాణా రాష్ట్రాల్లో రాజ్యసభ ఉప ఎన్నిక

(పొలిటికల్ డెస్క్ , జర్నలిస్ట్ ఫైల్) : ఆంధ్రప్రదేశ్ సహా 4 రాష్ట్రాల్లో రాజ్యసభ ఉపఎన్నిక షెడ్యూల్ విడుదలైంది. ఆంధ్రప్రదేశ్లో ఖాళీగా ఉన్న 3 రాజ్యసభ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్‌రావు, ఆర్. కృష్ణయ్య రాజీనామాతో ఆ స్థానాలు ఖాళీ అయ్యాయి. మొత్తం 4 రాష్ట్రాల్లోని 6 ఖాళీలకు ఉప ఎన్నిక నిర్వహణకు ఈసీఐ తాజాగా షెడ్యూల్ విడుదల చేసింది.

వివరాలు 2 లో

తుఫానుగా మారుతున్న వాయుగుండం..

● భారీ వర్షాల హెచ్చరికలు జారీ

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) : బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీవ్రతరం చెంది.. శ్రీలంక మీదుగా భారత్ వైపు దూసుకొస్తుంది. కాగా తీవ్రంగా మారిన ఈ వాయుగుండం రేపటికి తుఫానుగా బలపడుతుందని.. ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ చెప్పుకొచ్చింది. కాగా ఈ తుఫాను కారణంగా రాగల నాలుగు రోజుల్లో.. కోస్తాంధ్ర, రాయలసీమలో మోస్తారు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరికలు జారీ చేశారు. అలాగే సముద్ర తీర ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని, నెల్లూరు, శ్రీసత్యసాయి, వైఎస్ఆర్ జిల్లా, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి

వివరాలు 2 లో

విధ్వంసం నుంచి విముక్తి

● మా ప్రభుత్వం రాకతో రాష్ట్రంలో స్వేచ్ఛా స్వాతంత్రం

● ప్రజాస్వామ్యానికి రాజ్యాంగమే రక్ష... కాలరాయాలని చూస్తే ఓటుతో గుణపాఠం

● ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తాం - రాజ్యాంగాన్ని పూజిస్తాం

● రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) : ప్రజాస్వామ్యానికి రాజ్యాంగమే రక్ష అని, మన రాజ్యాంగం ఎంతో ధృఢమైనదని.. దానికి ఎవరూ ఏమి చేయలేరని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అరాచకశక్తులు అధికారంలోకి వచ్చి రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తే ప్రజలు రాజ్యాంగం ఇచ్చిన ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెబుతారని ముఖ్యమంత్రి హెచ్చరించారు. తమ ప్రభుత్వం రాకతో రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి పునర్జీవం వచ్చిందన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం ఎన్నో అసమానతల నుంచి సమానత్వం దిశగా భారతదేశం అడుగులు వేస్తోందంటే దానికి రాజ్యాంగం నిర్దేశించిన మార్గంతోనే సాధ్యమవుతోందని చెప్పారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగ స్ఫూర్తితో నడచుకోవాల్సి ఉందన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవ వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకుని మంగళవారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

అతి గొప్ప రాజ్యాంగం మనది :

ముఖ్యమంత్రి మాట్లాడుతూ 1949 నవంబరు 26న భారత రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగాన్ని ఆమోదించి నేటికి 75 సంవత్సరాలు పూర్తయ్యిందని, ఇంతటి శుభదినం మనందరికీ ఎంతో విశిష్టమైందని అన్నారు.

2 లో

ఏపీలో అంతర్జాతీయ స్థాయి 'హైటెక్ సిటీ'

● అమరావతిలో డీప్ టెక్నాలజీ ఐకానిక్ భవనం ● 2029 నాటికి 5 లక్షల ఐటీ వర్క్ స్టేషన్లు

● యువతలో నిత్యం నైపుణ్యం పెంచే కార్యక్రమం ● స్టార్టప్‌లకు రూ.25 లక్షల వరకూ సీడ్ ఫండింగ్

● నూతన ఐటీ పాలసీలో ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి సమీక్ష

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) : రాష్ట్ర రాజధాని అమరావతిలో డీప్ టెక్నాలజీ ఐకానిక్ భవనం నిర్మించాలని, ఇందుకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. యువత భవిష్యత్ అంతా డీప్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వంటి నూతన టెక్నాలజీల పైనే ఆధారపడి ఉంటుందని చెప్పారు. నాడు హైదరాబాద్‌లో ఐటీని ప్రమోట్ చేసేందుకు హైటెక్ సిటీ నిర్మించామని, ప్రస్తుతం డీప్ టెక్నాలజీతో ఉత్పన్నమయ్యే అవకాశాలను అందిపుచ్చుకునే దిశగా డీప్ టెక్నాలజీ ఐకానిక్ భవనం ఉండాలని సీఎం అభిప్రాయపడ్డారు.

2029 కల్లా 5 లక్షల వర్క్ స్టేషన్లు :

నూతన ఐటీ పాలసీపై మంగళవారం తన కార్యాలయంలో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... ఐటీ సంస్థలు, ఐటీ డెవలపర్లకు ఇవ్వాల్సిన ప్రోత్సాహంపైనా చర్చించారు. 2029 కల్లా రాష్ట్రంలో 5 లక్షల వర్క్ స్టేషన్లు, 2034 కల్లా 10 లక్షల వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కో-వర్కింగ్ స్పేస్‌లు, కార్యాలయ సముదాయాల నిర్మాణానికి అవసరమైన భూములు సబ్సిడీపై లీజుకివ్వడం, సింగిల్ విండో విధానంలో మౌలిక వసతుల కల్పనకు అనుమతులు ఇవ్వడం, ఐటీ సంస్థలకు ఇండస్ట్రియల్ పవర్ టారిఫ్ కింద తీసుకురావడం వంటి అంశాలపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. స్టార్టప్ పాలసీలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళలకు రూ. 25 లక్షల వరకూ సీడ్ ఫండింగ్ ఇచ్చేలా ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. నూతన ఐటీ పాలసీపై ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ తన అభిప్రాయాలు వెల్లడించారు.

ఐఐటీలతో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్టీఐహెచ్) అనుసంధానం :

రాష్ట్రంలో ఇన్నోవేషన్, స్టార్టప్ ఎకోసిస్టమ్ అభివృద్ధి కోసం రతన్ టాటా ఇన్నోవేషన్

వివరాలు 2 లో

రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా డిప్యూటీ సీఎం ఢిల్లీ పర్యటన

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) : రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఢిల్లీ పర్యటనలో నిమగ్నమయ్యారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పెండింగ్ అంశాలపై కేంద్ర ఆర్థిక, జలవనరులు, పర్యాటక, రైల్వే శాఖల మంత్రులతో చర్చలు జరిపారు. రాష్ట్ర అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. పలు ప్రాజెక్టుల రుణాల చెల్లింపు గడువును పెంచాలని విజ్ఞప్తి చేశారు. వారితో సమాలోచనల అనంతరం రాష్ట్ర అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని కేంద్రమంత్రులు భరోసా ఇచ్చినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు.

మొదటగా కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఇంటికి వెళ్లిన పవన్ కల్యాణ్ ఏపీలో టూరిజం యూనివర్సిటీ సహా 7 ప్రాజెక్టులపై చర్చించారు. రాష్ట్రంలో పర్యాటక ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలను ఆయన వద్ద ప్రస్తావించారు. తమ ప్రతిపాదనపై కేంద్ర మంత్రి షెకావత్ సానుకూలంగా స్పందించారని పవన్ తెలిపారు.

అనంతరం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సి.ఆర్. పాటిల్‌తో పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. జల్ జీవన్ మిషన్ బడ్జెట్, కాలవ్యవధి పెంచాలని ఆయన్ని కోరినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరికీ రక్షిత మంచినీరు ఇవ్వాలనేది కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. క్షేత్రస్థాయి పర్యటనలో నీటి సమస్యలు, పైపు డిజైన్లలో లోపాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. గత ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా

2 లో

రఘురామపై హత్యాయత్నం కేసు...విజయ్‌పాల్

ఒంగోలు (జర్నలిస్ట్ ఫైల్) : మాజీ ఎంపీ, ప్రస్తుత ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజును కస్టడీలో చిత్రహింసలు పెట్టిన కేసులో నిందితుడిగా ఉన్న సీఐడీ విశ్రాంత అడిషనల్ ఎస్పీ ఆర్. విజయ్‌పాల్ను పోలీసులు అరెస్టు చేశారు. విజయ్‌పాల్ మంగళవారం ఉదయం ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ ఎదుట విచారణకు హాజరయ్యారు. ఉదయం 11 గంటల నుంచి విచారించిన పోలీసులు, రాత్రి 9 గంటల సమయంలో విజయ్పాల్ని అరెస్టు చేశారు. రఘురామకృష్ణరాజుపై కస్టోడియల్ టార్చర్ కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ విజయపాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను

2 లో

మారనున్న రాష్ట్ర రహదారుల ముఖచిత్రం

● పీపీపీ పద్ధతిలో రోడ్ల నిర్మాణం

● రెండు విడతల్లో 20 రహదారులకు మోక్షం

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) : ప్రజలకు అవగాహన కల్పించి రాష్ట్ర రహదారులకు మోక్షం కల్పించే బాధ్యత తీసుకుంటామని, ఇందుకు ఎమ్మెల్యేలు బాధ్యత వహించాలని సీఎం చంద్రబాబు అన్నారు. రహదారులను సుందరంగా తీర్చిదిద్దేవిధంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని ప్రయాణికులపై పెద్దగా భారం లేకుండా

2 లో

ఎన్ని జన్మలెత్తినా తెనాలి ప్రజల రుణం తీర్చుకోలేను

● చంద్రబాబు, లోకేష్ లు ఉండగా కార్యకర్తలకు అన్యాయం జరగదు

● టీడీపీ శ్రేణులు అభద్రతకు గురికావొద్దు... పొత్తు ధర్మం పాటించాలి

● టీడీపీ శ్రేణుల ఆత్మీయ సమావేశంలో మాజీ మంత్రి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి

తెనాలి (జర్నలిస్ట్ ఫైల్) : తెనాలి తెలుగుదేశం పార్టీ శ్రేణులు అభద్రతకు గురి కానవసరం లేదని, పార్టీ అధినాయకులు చంద్రబాబు, లోకేష్ ఉన్నంత వరకు నియోజకవర్గంలోని ఏ ఒక్కటీడీపీ కార్యకర్తకు అన్యాయం జరగదని తెనాలి మాజీ శాసనసభ్యులు, ఆలపాటి రాజేంద్రప్రసాద్ భరోసా ఇచ్చారు. వైసీపీ దుర్మార్గ పాలనను అంతమొందించేందుకు వ్యక్తిగత ప్రయోజనాలను పక్కన పెట్టి కూటమిగా గా పోటీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. అందులో భాగంగానే తెనాలి సీటును జనసేనకు ఇవ్వడం జరిగిందని అన్నారు. అంతేగాని మన నుండి అధికారాన్ని ఎవరూ లాగేసుకోలేదని, అటువంటి భావనను సైతం మనసులోకి రానివ్వకుండా స్థానిక ఎమ్మెల్యేకు సంపూర్ణ సహకారం అందించి, కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

తెనాలి తెలుగుదేశం శ్రేణుల ఆత్మీయ సమావేశం స్థానిక మారీసుపేటలోగల శుభమస్తు కళ్యాణమండపంలో నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఆ సమావేశానికి పట్టణ టీడీపీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్ అధ్యక్షత వహించారు. సమావేశానికి ప్రత్యేక అతిథిగా మాజీ మంత్రి,తెనాలి నియోజకవర్గం టీడీపీ ఇంచార్జీ, కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ హాజరయ్యారు. ఆ సభలో మారు పేట ఏరియా నాయకులు షేక్ సుభాని అనుచరులతో, టీడీపీలో చేరారు. సుభానికి మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సుభాని ఆలపాటికి పుష్పగుచ్చం అందించి కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ టీడీపీ సభ్యత్వం,ఎమ్మెల్సీ ఓట్ల నమోదు అంశంపై నాయకులు కార్యకర్తల నుంచి సమాచారం తీసుకున్నారు.

సభలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... టీడీపీ శ్రేణులందరూ పొత్తు ధర్మం పాటించాలని, కూటమీ భాగస్వామ్య పార్టీలను గౌరవించి, సహకరించాలని చెప్పారు. ఇది మనందరి ప్రభుత్వం అని, మన ప్రభుత్వంలో తెనాలి నియోజకవర్గంలో టీడీపీ కార్యకర్తలకు అవ్వని పనంటూ ఏది లేదనే విషయం ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని చెప్పారు. పొత్తు ధర్మం కోసం తాను తెనాలి అసెంబ్లీ టిక్కెటును త్యాగం చేసినప్పటికీ, మరలా మీ అందరి అభిమానంతో , ప్రోత్సాహంతో చంద్రబాబు , లోకేష్ తనకు

2 లో

రాజ్యసభ ఉపఎన్నిక షెడ్యూల్ విడుదల

(మొదటి పేజీ తరువాయి)

ఏపీ, ఒడిశా, బంగాల్, హరియాణా రాష్ట్రాల్లో రాజ్యసభ ఉప ఎన్నికలు జరగనున్నాయి. రాజ్యసభ ఉపఎన్నికలకు డిసెంబర్ 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్ల స్వీకరణకు డిసెంబర్ 10వ తేదీ తుదిగడువుగా ఎలక్షన్ కమిషన్ నిర్దేశించింది. డిసెంబర్ 11న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబర్ 13 తుదిగడువుగా తెలిపారు. డిసెంబర్ 20వ తేదీన ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని ఎన్నికల సంఘం షెడ్యూల్లో పేర్కొంది. అదేరోజు ఓట్లను లెక్కిస్తారు.

తుఫానుగా మారుతున్న వాయుగుండం..

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాల్లో కూడా ఈ తుఫాను కారణంగా భారీ వర్షాలు కురవనున్నాయి.
అలాగే రెండు రోజుల తర్వాత కాకినాడ, కోనసీమ, కృష్ణా, నెల్లూరు, సత్యసాయి అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురువనున్నట్లు వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసింది. ఈ తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో అప్రమత్తమైన అధికారులు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని పోర్టులలో ఒకటో నెంబర్ ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు. కాగా ఈ వాయుగుండం ప్రస్తుతం రాష్ట్రానికి 1200 కిలోమీటర్ల దూరంలో ఉండగా.. ఇప్పటికే తీర ప్రాంతాల్లో సముద్రంలో అలలు పెద్ద ఎత్తున ఎగిసి పడుతుండటంతో మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని అధికారులు సూచిస్తున్నారు.

రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా డిప్యూటీ సీఎం ఢిల్లీ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

తీసుకున్న నిర్ణయాలు, తప్పులు తమకు వారసత్వంగా వచ్చాయన్న పవన్ వాటిని సరిదిద్దుతున్నామన్నారు.
ఈ క్రమంలో మీడియా ప్రతినిధులు గత ప్రభుత్వంలో ఇబ్బంది పెట్టినవారిని ఎందుకు పట్టుకోవట్లేదని పవన్‌ని ప్రశ్నించగా హోంశాఖ, శాంతిభద్రతలు తన పరిధిలో లేవని పోలీసులు వారి పని వారు చేస్తున్నట్లు చెప్పారు. తనను అడిగిన ప్రశ్నలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్తానని పవన్ మీడియా ప్రతినిధులతో చెప్పారు. జగన్‌కు అదానీ ముడుపుల వ్యవహారంపైనా సీఎంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.
సానుకూలంగా స్పందించిన మంత్రులు: రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంత రహదారుల అభివృద్ధికి ఏఐఐబీ రుణానికి సంబంధించిన ప్రాజెక్టును 2026 డిసెంబర్ 31 వరకు పొడిగించాలని పవన్ కల్యాణ్ కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌ని విజ్ఞప్తి చేశారు. రుణ ఒప్పందంలో పేర్కొన్న ప్రకారం రీయింబర్స్‌మెంట్ పద్ధతిలో కాకుండా ముందస్తు చెల్లింపు పద్ధతిలో కొనసాగించాలని కోరారు. నిధుల చెల్లింపుల విధానంలోనూ మార్పులు చేయవల్సిందిగా విజ్ఞప్తి చేసినట్లు పవన్ తెలిపారు. రైల్వే, సమాచారశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తోనూ పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన రైల్వే ప్రాజెక్టులు, పెండింగ్ అంశాలను త్వరితగతిన పూర్తిచేయాలని కోరగా రైల్వే మంత్రి సానుకూలంగా స్పందించినట్లు పవన్ తెలిపారు.

సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందరికీ అందాలనేది రాజ్యాంగ లక్ష్యం

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) : సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందరికీ అందాలనేది రాజ్యాంగ లక్ష్యం అని సీఎం చంద్రబాబు అన్నారు. రాజ్యాంగ వజ్రోత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్దదైన, నేడు పవిత్ర, విశిష్టమైన రోజుని చంద్రబాబు అన్నారు. భవిష్యత్‌లో ఎదురయ్యే సవాళ్లను ఊహించి రాజ్యాంగం రచించారని చెప్పారు. రాజ్యాంగ పరిషత్‌లో తెలుగు వాళ్లు ప్రధాన పాత్ర పోషించారని తెలిపారు. సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందరికీ అందాలనేది రాజ్యాంగ లక్ష్యం అని అన్నారు. ఓటు హక్కు ద్వారా రాజ్యాంగాన్ని కాపాడుకోగలుగుతున్నామని, దీనిని దుర్వినియోగం చేసిన నేతలకు ఓటు ద్వారా ప్రజలు బుద్ధి చెబుతున్నారని అన్నారు. ప్రాథమిక హక్కులను కూడా గతంలో ఎలా కాల రాశారో చూశామన్నారు. అధికార దుర్వినియోగం చేయడం రాజ్యాంగ ఉల్లంఘనే అని స్పష్టం చేశారు. రాజ్యాంగం ఇచ్చిన అధికారాన్ని ప్రజల కోసం ఉపయోగించాలని చంద్రబాబు తెలిపారు.

ఏపీలో అంతర్జాతీయ స్థాయి 'హైటెక్ సిటీ'

(మొదటి పేజీ తరువాయి)

హబ్‌కు అనుసంధానంగా రాష్ట్రంలో ఐదు జోనల్ ఇన్నోవేషన్ హబ్‌ల ఏర్పాటుపై ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. సెంట్రల్ ఆంధ్ర, రాయలసీమ, దక్షిణాంధ్ర, గోదావరి, ఉత్తరాంధ్ర.. ఇలా ఐదు ప్రాంతాల్లో జోనల్‌హబ్‌లకు కేంద్రంగా అమరావతిలో 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్' పనిచేయాలని చెప్పారు. 5 జోనల్ హబ్‌లకు దేశంలోని 25 ఐఐటీలను అనుసంధానం చేయాలన్నారు.

ప్రతి నెలా నూతన ఉద్యోగాల కల్పనే లక్ష్యం : నెలకు రాష్ట్రంలో ఎంతమందికి ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో అధికారులు పని చేయాలని అన్నారు. పాలసీ ప్రకటన అనంతరం జిల్లా కలెక్టర్లు కూడా వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను గుర్తించాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల తో రాష్ట్రంలో ఎంతమంది వర్క్ ఫ్రం హోం కింద పనిచేస్తున్నారో మదింపు చేయాలన్నారు. తద్వారా ఆయా ప్రాంతాల్లో వర్క్ స్టేషన్ల ఏర్పాటుపై స్పష్టత వస్తుందన్నారు. వర్క్ స్టేషన్లకు వచ్చి పని చేసుకునే వారికి భవిష్యత్ అవసరాలకు తగ్గట్లుగా స్కిల్ అప్‌గ్రేడ్ చేయాలన్నారు. గ్రామాల్లో నాలెడ్జ్ ఉన్న యువత మెండుగా ఉన్నారని, కానీ సరైన స్కిల్ లేకపోవడంతో రాణించలేకపోతున్నారని, ఆ మేరకు వారిలో నైపుణ్యం పెంపొందించాల్సి ఉందన్నారు.

డెవలపర్లకు కేటగిరీల వారీగా రాయితీలు : ఐటీ సంస్థల కోసం మౌలిక వసతులు కల్పించే డెవలపర్లకు ఇచ్చే రాయితీలను ప్రభుత్వం మూడు కేటగిరీలుగా విభజించింది. కో వర్కింగ్ స్పేస్‌లు, నైబర్‌హుడ్ వర్కింగ్ స్పేస్‌లు, ఐటీ క్యాంపస్‌లకు వాటి సీట్ల సామర్థ్యం, కార్యాలయ సముదాయం విస్తీర్ణానికి అనుగుణంగా సబ్సిడీలు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. కో వర్కింగ్ స్పేస్‌కు సబ్సిడీ పొందాలంటే కనీసం 100 సీట్ల సామర్థ్యం కానీ, 10 వేల చదరపు అడుగుల కార్యాలయ సముదాయం ఉండాలి. అలాగే నైబర్‌హుడ్ వర్కింగ్ స్పేస్‌కు పది సీట్ల సామర్థ్యం కానీ, వెయ్యి చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ తప్పనిసరి. ఐటీ క్యాంపస్‌కు వచ్చేసరికి 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. రూ. 30 కోట్ల టర్నోవర్ కానీ కనీసం 100 మందికి ఉద్యోగాలు కల్పించే ఐటీ సంస్థలకు ప్రోత్సాహకాలు ఇచ్చేలా తుది ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

విధ్వంసం నుంచి విముక్తి

(మొదటి పేజీ తరువాయి) ఈ సందర్భంగా ప్రజలందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ దేశాల్లో భారత దేశ రాజ్యాంగం అతిపెద్ద లిఖిత రాజ్యాంగమని దీని రచనకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సారధ్యంలోని 299 మంది సభ్యులతో కూడిన రాజ్యాంగ రచనా సంఘం 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల పాటు శ్రమించి ఒక గొప్ప రాజ్యాంగాన్ని మనకు అందించిందని గుర్తు చేశారు. అమెరికా, బ్రిటన్, రష్యా, కెనడా, జపాన్ వంటి పలు దేశాల రాజ్యాంగాలను పరిశీలించి వాటిలో ఉత్తమమైన అంశాలను తీసుకుని ఒక గొప్ప రాజ్యాంగాన్ని రూపొందించారని కొనియాడారు. రాజ్యాంగ రచనలో నీలం సంజీవరెడ్డి, టంగుటూరి ప్రకాశం పంతులు, ఆచార్య ఎన్జీ రంగా, దుర్గాభాయ్ దేశ్ ముఖ్ వంటి 11 మంది తెలుగువారు కీలకపాత్ర పోషించారన్నారు. అంతేగాక దేశం గర్వించేలా పింగళి వెంకయ్య జాతీయ జెండాను రూపొందించారని సియం ఈ సందర్భంగా గుర్తు చేశారు.

భవిష్యత్ సవాళ్లకు తగ్గట్టుగా రాజ్యాంగ రచన : భవిష్యత్‌లో ఎదురయ్యే సవాళ్లను ముందుగానే ఊహించి అందుకనుగుణంగా తీసుకోవాల్సిన అంశాలను రాజ్యాంగంలో పొందుపరిచారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ముఖ్యంగా సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందరికీ అందాలనేది రాజ్యాంగం యొక్క ప్రధాన లక్ష్యమని అన్నారు. అంబేద్కర్ పేర్కొన్నట్టు రాజ్యాంగం ఎంత గొప్పదైనా దానిని అమలు చేసే వ్యక్తులు చెడ్డవారైతే దానివల్ల సమాజానికి చెడే జరుగుతుందని చెప్పారు. ప్రాథమిక హక్కుల్ని సైతం గతంలో ఎలా కాలరాశారో మనం చూశామని గడిచిన ఐదేళ్ల పాలనే ఇందుకు నిదర్శనమని సియం పేర్కొన్నారు. అధికారాన్ని దుర్వినియోగం చేయడం కూడా రాజ్యాంగ ఉల్లంఘనే అవుతుందని తెలిపారు.

విధ్వంసం నుంచి విముక్తి : రాజ్యాంగం ఇచ్చిన అధికారాన్ని ప్రజల కోసం ఉపయోగించాలి తప్ప వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాలకు వినియోగించకూడదని అన్నారు. గత ఐదేళ్లలో వ్యవస్థలన్నీ విధ్వంసానికి గురయ్యాయని, ఆన్లైన్ ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంచాల్సిన జీవోలను రహస్యంగా ఉంచారని మరలా మన ప్రభుత్వం పారదర్శకంగా అన్ని జీఓలను ఆన్లైన్లో ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నామని సియం చెప్పారు.

వందేళ్ల వేడకల్లో తెలుగు వారిదే మొదటి స్థానం : 2047 నాటికి మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్ళు పూర్తవుతాయని, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్‌లో భాగంగా ఏపీలో స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్రణాళికను రూపొందించామని ముఖ్యమంత్రి అన్నారు. ఆనాటికి తెలుగువారు దేశంలోనూ, ప్రపంచంలోనూ మొదటి స్థానంలో ఉండాలన్నదే తమ లక్ష్యమని సీఎం పేర్కొన్నారు.
అంతేగాక తలసరి ఆదాయంలో ఆంధ్రప్రదేశ్ ని దేశంలోనే మొదటి స్థానంలో నిలుపుతామని చెప్పారు. అదే విధంగా 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను సంపన్న, ఆరోగ్య, సంతోషకర రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే ముఖ్య ఆశయమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో చివరిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశంలో పాల్గొన్న అందరితో రాజ్యాంగ పీఠిక పఠనం చేయించారు. కార్యక్రమంలో రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటి శాఖ మంత్రినారా లోకేష్, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి మాట్లాడారు.
అలాగే మంత్రులు ఎస్. సవిత, పి. నారాయణ, కొల్లు రవీంద్ర, గొట్టిపాటి రవి కుమార్, బిసి జనార్ధన రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు కృష్ణబాబు, అనంతరాము, ముఖ్య కార్యదర్శులు ముకేష్ కుమార్ మీనా, శశి భూషణ్ కుమార్, హోం శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్, పలువురు కార్యదర్శులు, శాఖాధిపతులు, సచివాలయ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్ని జన్మలెత్తినా తెనాలి ప్రజల రుణం తీర్చుకోలేను

(మొదటి పేజీ తరువాయి)

ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేశారని ఆనందం వ్యక్తం చేశారు.
మీరు నా మీద చూపిస్తున్న అభిమానంతోనే... తనకు చంద్రబాబు ఈ గౌరవం ఇచ్చారని పేర్కొన్నారు. అదేవిధంగా పట్టభద్రుల ఓటర్ల నమోదులో సైతం తెనాలి ప్రజలు తన మీద చూపిన అభిమానాన్ని మరువలేనన్నారు. తెనాలి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అత్యధిక 20 వేల ఓట్ల నమోదు చేసుకున్నారని, ఓటర్ల నమోదులో తెనాలి రెండో స్థానంలో ఉందని సగర్వంగా చెప్పారు. 'ఎన్ని జన్మలెత్తినా తెనాలి ప్రజల రుణం తీర్చుకోలేను' అని పేర్కొన్నారు.
తెనాలి టీడీపీ శ్రేణులందరు పార్టీ సభ్యత్వ నమోదుపై దృష్టి సారించాలన్నారు. సభ్యత్వం పొందిన కార్యకర్తలు ఏదైనా కారణం చేత దురదృష్టవశాత్తు మరణిస్తే మట్టి ఖర్చులు, ప్రమాదం జరిగితే ప్రమాద బీమా తదితర సదుపాయాలు టీడీపీ సభ్యులకు అందిస్తున్నదని తెలిపారు. ఈ విధంగా పార్టీ సభ్యులకు చేయూతనిస్తున్న పార్టీ దేశంలో మరేది లేదని చెప్పారు. సమాజ లక్ష్యంగా తెదేపా కార్యకర్తలు పనిచేయాలని తెలిపారు. వార్డు స్థాయి నాయకులు వారి పరిధిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందే అర్హత గల వ్యక్తుల సమాచారం తీసుకుని ప్రభుత్వం పథకాలను ప్రజలకు అందించాలని తెలిపారు. అధికారం ఉంటేనే రాజకీయాలు చేసే సంస్కృతిని విడనాడి ప్రజలకు అండగా ఉండాలని తెలిపారు. సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగంగా పూర్తిచేసి నిర్దేశించిన లక్ష్యలను చేరుకోవటంలో ప్రతి కార్యకర్త. నాయకుడు బాగస్వామి కావాలని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పౌరసరఫరాల శాఖ రాష్ట్ర డైరెక్టర్ కేసన కోటేశ్వరరావు. పద్మశాలి అభివృద్ధి సంక్షి కార్పొరేషన్ డైరెక్టర్ జొన్నల మహేష్, ఖుద్యూస్. భీమవరపు చినకోటి రెడ్డి, రావి కృష్ణమోహన్, పెండేల వెంకట్రావు. అర్బన్ బ్యాంక్ చైర్మన్ యండి ఖాదర్. కోటేశ్వరరావు. మహేష్,. మంగమూరి హరిప్రసాద్ తదితరులు ఉన్నారు.

మారనున్న రాష్ట్ర రహదారుల ముఖచిత్రం



(మొదటి పేజీ తరువాయి)

చూసుకుంటామని వివరించా లని, ఇందుకు ప్రజలను ఒప్పించే బాధ్యత ఎమ్మెల్యేలు తీసుకోవాలని సీఎం సూచించారు.
ఇటీవల శాసనసభలో ఎమ్మెల్యేలను ఉద్దేశిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ ప్రకటన చేశారు. ఎమ్మెల్యేలందరూ సానుకూలత వ్యక్తం చేయడంతో పాటు ప్రయోగాత్మకంగా అమలు చేసే జిల్లాల్లో తమ జిల్లాను చేర్చాలంటూ ముందుకొచ్చారు. ఈ మేరకు అంకురార్పణ జరగ్గా అన్నమయ్య, వైఎస్ఆర్ జిల్లాల్లో పలు రహదారులకు చోటు దక్కింది.
అన్నమయ్య, వైఎస్ఆర్ జిల్లాల్లో పలు రాష్ట్ర రహదారుల ముఖచిత్రం మారిపోనుంది. జాతీయ రహదారుల తరహాలో నిర్వహణ జరగనుంది. రహదారులపై గుంతల్లేకుండా చూసుకోవడం, నిర్దేశిత సమయానికి బీటీ లేయర్ వేయడం, ఇరువైపులా ముళ్లకంపలు పెరిగిపోకుండా చూసుకోవడం తదితర చర్యలు చేపట్టనున్నారు. ఈ క్రమంలో నిర్వహణకు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య విధానం (పీపీపీ) కింద గుత్తేదారులకు రాష్ట్ర రహదారుల నిర్వహణ అప్పగింతకు జిల్లా స్థాయి నుంచి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు అందాయి. గడిచిన అయిదేళ్లలో రెండు జిల్లాల్లో రహదారులు గుంతలు పడ్డాయి. తట్టమట్టి వేసిన దాఖాలాల్లేవు.
ప్రభుత్వం మారిన నేపథ్యంలో ఇప్పుడిప్పుడే గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో అప్పటి సీఎం జగన్ విధ్వంసకర పాలనతో రహదారులు అధ్వానంగా మారాయి. పీపీపీ పద్ధతి ప్రకారం రహదారుల నిర్వహణకు ప్రజలను ఒప్పించగలగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎమ్మెల్యేలను కోరారు. ఈ ప్రతిపాదన బాగుందంటూ ఎమ్మెల్యేలు చేతులెత్తి ఆమోదం తెలిపారు. రెండు విడతల్లో రెండు జిల్లాల్లో 11 రహదారులు పీపీపీ విధానం కిందకు వెళ్లనున్నాయి. మొదటి విడతలో 95 కిలోమీటర్ల రాజంపేట నుంచి గూడూరు, 43 కిలోమీటర్ల జమ్మలమడుగు నుంచి కొలిమిగుండ్ల రహదారులను ప్రతిపాదించారు
రెండో విడతలో తొమ్మిదింటికి స్థానం : రెండో విడతలో అమలు చేసే దిశగా రెండు జిల్లాల్లో 9 కీలక రహదారులను గుర్తించారు. బెంగళూరు నగరంతో దుగ్గరాజపట్నం ఓడరేవును అనుసంధానం చేసే దిశగా కదిరి నుంచి రాజంపేట, గూడూరు రహదారిని పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) విధానం కింద అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ సంకల్పించింది. మైదుకూరు మీదుగా బద్వేలు రహదారి అభివృద్ధి జరుగుతుండగా కడప నుంచి బాకరాపేట నుంచి సిద్దవటం మీదుగా కడప నుంచి పోరుమామిళ్ల రహదారిని అభివృద్ధి చేయనున్నారు.
వెనుకబడిన ప్రాంతమైన కురబలకోట మండలం ముదివేడు నుంచి తంబళ్లపల్లె మీదుగా పెద్దముడియం కలిపేవిధంగా మరో రహదారిని ప్రతిపాదించారు. వీటన్నింటినీ గుత్తేదారుల చేతిలో పెట్టి టోల్ విధింపునకు చర్యలు తీసుకుంటారు. కార్లు నుంచి భారీ వాహనాల వరకూ కొంత మొత్తంలో టోల్ వసూలు చేసి కొత్త రహదారుల నిర్మాణం చేపట్టనున్నారు.

గ్రామవిలీనాన్ని వ్యతిరేకిస్తు నిరసన

నాదెండ్ల, (జర్నలిస్ట్ ఫైల్) : మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అయినా గణపవరం గ్రామాన్ని గత వైసిపి ప్రభుత్వం లో అప్పటి చిలకలూరిపేట ఎమ్మెల్యే విడుదల రజిని ఆధ్వర్యంలో ఘనపురం గ్రామాన్ని మున్సిపాలిటీలో విలీనం చేశారు.2021 లో జరిగిన గ్రామపంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలకు కూడా ఎన్నికల నిర్వహించకుండా చిలకలూరిపేట మున్సిపాలిటీకి జరిగిన ఎన్నికల్లో గణపవరం గ్రామానికి నలుగురి కౌన్సిలర్లను ఏర్పాటు చేసి ఎన్నికల నిర్వహించారు.అప్పటినుండి గ్రామంలో ఎలాంటి అభివృద్ధి పనులు నోచుకోలేదు గ్రామంలోనే నాదెండ్ల మండల అధికారులు ఆధ్వర్యంలోనే ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.మున్సిపాలిటీకి సంబంధించి ఎలాంటి కార్యక్రమాలు కూడా చేపట్టడం లేదు.దీంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామస్తులు చిలకలూరిపేట మున్సిపాలిటీలో గ్రామాన్ని విలీనం చేయటం వ్యతిరేకించారు. మంగళవారం రాజ్యాంగం దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎంపీడీవో స్వరూప రాణి,ఈవోపీఆర్డి లక్ష్మి కుమారి, పంచాయతీ కార్యదర్శి మారుతి బాబు పాల్గొన్నారు. రాజ్యాంగ దినోత్సవం నిర్వహించిన అనంతరం గ్రామస్తులు ముక్తకంఠంతో చిలకలూరిపేట మున్సిపాలిటీలో విలీనం చేయొద్దని గ్రామస్తులు తీర్మానం చేసి వినతి పత్రాన్ని ఎంపీడీవో స్వరూపరానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, మాజీ సర్పంచులు వలేటి హి మంతరావు , పెనుమల జానుబాబు, వార్డ్ కౌన్సిలర్లు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ న్యాయదినోత్సవం

చిలకలూరిపేట, (జర్నలిస్ట్ ఫైల్) : చిలకలూరిపేట పట్టణంలోని స్థానికశాఖా గ్రంథాలయంలో మంగళవారం జ్ఞనేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో జాతీయ న్యాయదినోత్సవ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా.పీవీ సుబ్బారావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ముసాయిదా కాపీలను డా.బి.ఆర్. అంబేద్కర్ ప్రభుత్వానికి అందజేసిన రోజును రాజ్యాంగ దినోత్సవంగా వ్యవహరిస్తారన్నారు. దీన్నే జాతీయ న్యాయ దినోత్సవంగా జరుపుకుంటారన్నారు. ఇందులో భాగంగా తెలుగు, ఇంగ్లీష్ భాషలలో రాజ్యాంగం పుస్తకాలను గార్డ్స్ సొసైటీ వారు గ్రంథాలయానికి బహుకరించారు. అనంతరం న్యాయాన్ని కాపాడతామని యువ న్యాయవాదులు ప్రతిజ్ఞ చేసారు.ఈ కార్యక్రమంలో మాజీ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు సరి చిట్టిబాబు,మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజకుమార్,సొసైటీ ఉపాధ్యక్షులు గేరా యాకోబు, కార్యదర్శి పొనుగుబాటి బుల్లిబాబు,నలమాల దానయ్య, వడ్లన చంద్రం, జ్జెర్రిపోతుల బుల్లిబాబు యువ న్యాయవాదులు ఇనగంటి శివ నాగరాజు,గుంజి శివరామ కృష్ణ ,టీ.ప్రతాపరెడ్డి, దార్ల బుజ్జిబాబు తదితరులుపాల్గొన్నారు.

రఘురామపై హత్యాయత్నం కేసు...విజయ్‌పాల్ అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

ఇటీవల సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీంతో ఆయన మంగళవారం ప్రకాశం జిల్లా పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. విజయ్పాల్ను బుధవారం ఉదయం గుంటూరు తరలించనున్నారు.
ఇదీ జరిగింది: 2021లో అప్పటి ఏపీ సీఎం వైఎస్ జగన్‌పై రఘురామకృష్ణరాజు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఆయనపై సీఐడీ అధికారులు కేసు నమోదు చేశారు. ఆ తర్వాత హైదరాబాద్‌లోని రఘురామ నివాసం నుంచి ఆయన్ను బలవంతంగా గుంటూరు సీఐడీ రీజనల్ ఆఫీస్కి తరలించారు. ఆ రోజు రాత్రి కస్టడీలో తనపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి హత్యాయత్నానికి పాల్పడ్డారంటూ రఘురామకృష్ణరాజు ఈ ఏడాది జులై 11వ తేదీన గుంటూరు నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.
అప్పటి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో పాటు నాటి సీఐడీ చీఫ్

పీవీ సునీల్‌కుమార్, నిఘా విభాగం అధిపతి పీఎస్ఆర్ ఆంజనేయులు, సీఐడీ అడిషనల్ ఎస్పీ విజయపాల్, జీజీహెచ్ సూపరింటెండెంట్ ప్రభావతి తదితరులపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ విజయపాల్ చేసిన అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. దీంతో అక్టోబరు 1వ తేదీన విజయపాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.
సుప్రీంకోర్టు విజయ్పాల్కి రక్షణ కల్పిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు చర్యలు తీసుకోవద్దని పేర్కొంది. అయితే సోమవారం ఆ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ ప్రసన్న బీ వరాలేతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం సీఐడీ విశ్రాంత అడిషనల్ ఎస్పీ విజయపాల్ పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ క్రమంలో మంగళవారం విచారణకు హాజరైన విజయ్పాల్ను పోలీసులు అరెస్ట్ చేశారు

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దిన పత్రికలో ప్రకటనల కోసం సంప్రదించండి
జన్మదిన శుభాకాంక్షలు, పొలిటికల్, స్వదేశాగమనం, లీగల్ ప్రకటనలు, క్లాసిఫైడ్స్
పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, సినిమా, వివాహ మహోత్సవం,
షష్టిపూర్తి మహోత్సవం మరియు అన్ని శుభకార్యాలు
ప్రకటనల విభాగం
76 61 80 59 68

ప్రకటనల బోర్డులు, హెూర్డింగ్స్ నిర్వాహకులు అద్దె బకాయిలు సకాలంలో చెల్లించాలి

గుంటూరు సిటీ (జర్నలిస్ట్ ఫైల్) : గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని ప్రకటనల బోర్డ్ లు, హెూర్డింగ్స్ నిర్వహకులు ఫీజుల బకాయిలు సకాలంలో చెల్లించాలని, బకాయిలు చెల్లించని బోర్డ్ ల తొలగింపుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం కమిషనర్ చాంబర్ లో 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబందించి గ్యాంటరీ బోర్డ్ ల బకాయి రూ. 45 లక్షల చెక్ ను చైతన్య మీడియా సొల్యూషన్స్ మేనేజర్ సయ్యద్ బాబు కమిషనర్ అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రకటనల హెూర్డింగ్స్, బోర్డ్ ల నిర్వహకులు తప్పనిసరిగా ఫీజులు సకాలంలో చెల్లించాలన్నారు. ఫీజులు చెల్లించని బోర్డ్ ల వివరాలు వార్డ్ సచివాలయాల వారీగా సేకరించామని, త్వరలో ఆయా బోర్డ్ లను తొలగింపుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. చైతన్య మీడియా సొల్యూషన్స్ 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబందించి ఇప్పటికే రూ. 50 లక్షలు చెల్లించారని, ప్రస్తుతం బ్యాలెన్స్ ఉన్న రూ. 45 లక్షల చెక్ ని మంగళవారం అందించారని తెలిపారు.

ప్రజా ఆరోగ్యానికి చంద్రన్న భరోసా ముఖ్యమంత్రి సహాయ నిధి : ఎమ్మెల్యే నసీర్

గుంటూరు సిటీ (జర్నలిస్ట్ ఫైల్) : ప్రజా ఆరోగ్యానికి చంద్రన్న భరోసాగా ముఖ్యమంత్రి సహాయ నిధి అని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. మంగళవారం గుంటూరు తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధితులకు స్వయంగా గుంటూరు తూర్పు శాసనసభ్యులు మహమ్మద్ నసీర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భరోసాగా నిలుస్తున్నారు అని గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మొహమ్మద్ నసీర్ చెప్పారు. తూర్పు నియోజకవర్గ పరిధిలో పలు వార్డులలో సామాన్య పేద వివిధ రోగాలతో చికిత్స పొంది వైద్య ఖర్చుల నిమిత్తం అప్పులపాలైన పేద మధ్యతరగతి కుటుంబాల అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను అందజేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అండగా నిలిచారని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని పేదల వైద్యానికి అయ్యే ఖర్చులో అధిక భాగాన్ని అందజేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యాన్ని అందించడమే కాకుండా అత్యవసర పరిస్థితిలో ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్య చికిత్సలు చేయించుకున్న వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చులను తిరిగి వారికి అందిస్తున్నారని ఇంకా కొందరికి వైద్యం చేయించుకోవడానికి తక్షణం నిధులు లేదా వారికి ఎల్ఓసి ద్వారా సహాయాన్ని అందిస్తున్నామని తెలిపారు. గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో ముఖ్యమంత్రి సహాయ నిధిని ఏమాత్రం పట్టించుకోలేదని అంతేకాకుండా ఆరోగ్యశాఖ నిధులను మళ్లించి ప్రజాధనాన్ని దండుకున్నారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు కూడా అంతంతమాత్రంగానే ఉండేవని ప్రజలకు గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ స్వల్ప కాలంలోనే ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా నాణ్యమైన వైద్యం అందించేలా ప్రతిష్టమైన చర్యలు తీసుకున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సహాయం పొందిన కుటుంబాలు త్వరగా కోలుకొని సాధారణ జీవితం పొందాలని ఎమ్మెల్యే నసీర్ అభిలాషించారు. సీఎం సహాయ నిధి ద్వారా లబ్ధి పొందిన కుటుంబ సభ్యులు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, వార్డు ప్రెసిడెంట్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

డొంక రోడ్డు మార్గాన వెళ్లే ప్రజలు సహకరించాలి : ఎమ్మెల్యే నసీర్

గుంటూరు సిటీ (జర్నలిస్ట్ ఫైల్) : డొంక రోడ్డు మూడు వంతెనల రైల్వే నిర్మాణ పనులకు నగర ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. మంగళవారం డొంక రోడ్డు వంతెనల రైల్వే నిర్మాణ పనులును రైల్వే అధికారులు మరియు మున్సిపల్ అధికారులతో కలిసి గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ పర్యవేక్షించారు. అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరు రైల్వే అభ్యర్థి ప్రణాళికలో భాగంగా మూడు వంతెనల పెంపొందిస్తూ నాలుగో వంతెన నిర్మాణం పనులు లో చేపట్టినందున ప్రధాన రహదారైన డొంక రోడ్డు పూర్తిగా మళ్లించడం జరిగినందున ప్రజలు గమనించి సైన్ బోట్లను అనుసరించి రాకపోకలను జరపాలని తెలిపారు. అలాగే 20 సంవత్సరాలుగా 3 వంతెన ప్రాంతంలో వర్షపు నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆ సమస్య పరిష్కారానికై రైల్వే మరియు మున్సిపల్ అధికారులతో చర్చించి శాశ్వత పరిష్కారం చూపించే విధంగా డ్రైన్స్ ఏర్పాటు చేసి వర్షపు నీరు మరియు మురికి నీరు ఆగే పరిస్థితి లేకుండా చేస్తామని ఎమ్మెల్యే నసీర్ హామీ ఇచ్చారు. ఈ రెండు నెలలు ప్రజలు సహకరించి గుంటూరు నగరభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పోతురాజు సమత, గోళ్ళ ప్రభాకర్, మహంకాళి నరసింహారావు, గుడిమెట్ల దయారత్నం, నవీన్, వాణి, బతిన్ శంకర్, కోటా పిచ్చిరెడ్డి, మల్లంపూడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగము దేశ ప్రజలకు అంబేద్కర్ అందించిన గొప్పవరం

○ఎమ్మెల్యే గళ్లా మాధవి

గుంటూరు సిటీ (జర్నలిస్ట్ ఫైల్) : భారత రాజ్యాంగము దేశ ప్రజలకు అంబేద్కర్ అందించిన గొప్పవరమని ఎమ్మెల్యే గళ్లా మాధవి తెలిపారు. మంగళవారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా గుంటూరులో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గళ్లా మాధవి పాల్గొన్నారు. లాడ్జ్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాజ్యాంగ స్ఫూర్తిని గౌరవిస్తామని ప్రమాణం చేశారు. అంబేద్కర్ విగ్రహం నుంచి ఎన్టీఆర్ స్టేడియం వరకూ ర్యాలీని ఎమ్మెల్యే గళ్లా మాధవి జెండా ఊపి ప్రారంభించి, ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి యస్సీ సెల్ నేతలు మరియు కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాల్లర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్లా మాధవి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 26 న సంవిధాన్ దివస్ దేశవ్యాప్తంగా జరుపుకుంటారని, మహనీయుల త్యాగాల ఫలితంగా వచ్చిన స్వతంత్రాన్ని ప్రజల హక్కులు, సమానత్వం కోసం ఏర్పాటు చేసిన రాజ్యాంగాన్ని అందరూ గౌరవించాలని ఎమ్మెల్యే మాధవి అన్నారు భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, బాధ్యతలను పౌరులంతా గుర్తు చేసుకోవాలని కోరారు ఈ రోజు భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలో సమాజంలోని అన్ని వర్గాల వారు తమ హక్కులను, రాజ్యాంగం ద్వారా ఇచ్చిన అవకాశాలను గుర్తు చేసుకుని, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన న్నారు భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యంత పెద్ద, సమగ్ర రాజ్యాంగంగా ప్రసిద్ధి చెందిందని, ఇది భారతదేశం లోని ప్రజల హక్కులను, కట్టుబాట్లను, మరియు ప్రభుత్వ విధానాలను ఏర్పరచడానికి అత్యంత కీలకమైన ఆధారమని ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాకోబు, ముత్తినేని రాజేష్, కసుకుర్తి హనుమంతురావు, రావిపాటి సాయి, అబ్దుల్ రహీం, చంద్ర గిరిబాబు, మల్లె ఈశ్వరరావు, గుర్రం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ స్ఫూర్తిని భావితరాలకు అందించాలి : ఎమ్మెల్యే నసీర్



గుంటూరు సిటీ (జర్నలిస్ట్ ఫైల్) : మంగళవారం గుంటూరు తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన గుంటూరు తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు మొహమ్మద్ నసీర్. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రాజ్యాంగం ఇచ్చిన హక్కులతోనే అందరికీ సమన్యాయం జరుగుతుందని అందుకే రాజ్యాంగ స్ఫూర్తి ముందుకు తీసుకొని వెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందని భారత దేశంలోనిలో అన్ని వర్గాల ప్రజల ప్రయోజనాలు కాపాడేది రాజ్యాంగం అని ఎమ్మెల్యే నసీర్ పేర్కొన్నారు. భారత రాజ్యాంగం నవంబర్ 26 1949న ఆమోదం పొందిందని ఆమోదం పొంది నేటికి 75 సంవత్సరాలు పూర్తి చేస్తుందని ప్రపంచంలో గొప్ప లిఖితపూర్వక రాజ్యాంగం మన భారత రాజ్యాంగం అని అన్నారు. దేశ ప్రజలందరికీ న్యాయం స్వచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వాలను అందించేందుకు రాజ్యాంగం రూపొందించబడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ నాయకులు గుడిమెట్ల దయారత్నం, చిలక వెంకటేశ్వర్లు, సింహాద్రి, ఆనంద్, కార్పొరేటర్లు ఎల్లావుల్లా అశోక్, చిట్టి, సలీం, మహంకాళి నరసింహారావు, చల్లా ఆంజనేయ ప్రసాద్, పోతురాజు చంద్ర, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సమాజ అభివృద్ధి కి పత్రికల పాత్ర ఉండాలి

○ఆలిండియా రేడియో మాజీ డైరెక్టర్ డా నాగసూరి వేణుగోపాల్

పెదకాకాని (జర్నలిస్ట్ ఫైల్) : నేడు అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానంతో మీడియా రంగం ఎంత అభివృద్ధి చెందినా కూడా పత్రికల ద్వారానే సమాజ అభివృద్ధి కి అవకాశం ఉంటుందని ఆలిండియా రేడియో మాజీ డైరెక్టర్ డాక్టర్ నాగసూరి వేణుగోపాల్ పేర్కొన్నారు. మంగళ వారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం లోని జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం పత్రికలు విలువలు అనే అంశంపై లెక్చర్ జరిగింది. ఈ కార్యక్రమానికి సందేశకులుగా పాల్గొన్నారు. పత్రిక రచన ఆధారంగా పుస్తకాలు రావాలని పేర్కొన్నారు. పుస్తకానికి దీర్ఘకాలిక లక్ష్యం ఉండాలని ఆయన సూచించారు. ప్రసారమాధ్యమాలు ద్వారా స్వాతంత్ర పోరాటం ఎక్కువగా ఉందని పేర్కొన్నా రు. నాటి రోజుల్లో విలువలు, విశ్వసనీయత, వాస్తవికత వంటి వాటికీ పత్రికలు ప్రాధాన్యత ఇచ్చాయని, నేడు అటువంటి పత్రికల విలువలు కనుమరుగయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయన్నారు. నేడు సాంకేతికత ద్వారా సెన్సేషన్ అనేది ప్రాధాన్యతగా మారిందన్నారు. అయితే సెన్సేషన్ అనే పదానికి ప్రాధాన్యతను గుర్తించాలని సూచించారు. దేశానికి స్వాతంత్రం తెచ్చేందుకు పత్రికలు మూడు దశాబ్దాలు నాటి పత్రికలకు ఆర్థిక సహాయం తక్కువగా ఉండేయని నేడు బడ్జెట్ తో పాటు సాంకేతికత ఉండగా విలువలు మాత్రం దూరంగా ఉన్నాయనే వాదన వినిపిస్తుందని పేర్కొన్నారు. టెలివిజన్ వచ్చిన తర్వాత న్యూస్ అందించే విలేకరి కి బదులు మార్పులు చేర్పులు అధికంగా ఉన్నాయన్నారు. కాగా సమకాలీన పరిస్థితుల్లో సోషల్ మీడియా అధిక ప్రాధాన్యత పోషిస్తుందని పేర్కొన్నారు. తద్వారా మీడియా రంగంలో నియంత్రణ లేదనే భావన నెలకొందని పేర్కొన్నారు. జర్నలిజంలో ప్రొఫెషన్ కి అకడమిక్ కు చాలా తేడాలు ఉంటాయని పేర్కొన్నారు. నేడు ఎక్కువ శాతం విలేకరులు స్వయం ప్రకటిత మేధావులుగా వెలుగొందుతున్నారని వివరించారు. మీడియా రంగంలో వ్యాపారాత్మక ధోరణి కూడా ప్రాధాన్యతను పొందుతొందని వివరించారు. నేటితరం జర్నలిస్టులు విలువలను పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ కే. జ్యోతిర్మయి మాట్లాడుతూ విద్యార్థులకు ఎటువంటి కార్యక్రమాల ద్వారా జర్నలిజంలో నైతిక విలువలు పెంపొందించుకునే అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జె .మధుబాబు, అతిథి అధ్యపకులు డాక్టర్ ఎం. మాణిక్యరావులు డాక్టర్ నాగసూరి వేణుగోపాల్ ను ఘనంగా సన్మానించారు.

గన్ మెన్లను వెనక్కి తీసుకోండి : విశాఖ శారదా పీఠాధిపతి

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తనకు కల్పిస్తున్న భద్రత ను వెనక్కు తీసుకోవాలని విశాఖ శారదాపీఠం స్వరూపానందేంద్ర స్వామి కోరారు. ప్రభుత్వం తనకు కల్పిస్తున్న ఎక్స్ 1o1 గన్ మెన్ల భద్రతను వెనక్కి తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ డీజీపీ, విశాఖ పోలీస్ కమిషనర్‌కు శారదా పీఠం తరఫున లేఖ రాశారు. తాను ఇకపై రిషికేశ్‌లో తపస్సులోనే ఎక్కువ సమయం కేటాయించాలని భావిస్తున్నానని.. అందుకే తనకు కేటాయించిన గన్‌మెన్‌లను వెనక్కు తీసుకోవాలని కోరారు. 2019 నుంచి 2024 వరకూ తన భద్రత, శ్రేయస్సు కోసం ప్రస్తుత, గత ప్రభుత్వాలు పోలీసు రక్షణ అందించాయని.. 2019 నుంచి విశాఖ పట్నంలోని శారదా పీఠానికి మద్దతు ఇచ్చినందుకు వైసీపీ, కూటమి ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా విశాఖపట్నం శారదా పీఠానికి కేటాయించిన భూముల్ని కూటమి ప్రభుత్వం వెనక్కుతీసుకుంది. గత వైసీపీ ప్రభుత్వహయాంలో భీమిలి మండలం కొత్తవలస సమీపంలో కేటాయించిన 15 ఎకరాల భూముల్ని తిరిగి స్వాధీనం చేసుకున్నారు. ఈ భూముల్ని అప్పటి ప్రభుత్వం నామమాత్రపై ధరకే కేటాయించారని.. నిబంధనలు ఉల్లంఘించారనే ఆరోపణలు రావడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. భూ కేటాయింపుల్ని రద్దు చేస్తూ ఉత్తర్వులు కూడా జారీ అయ్యాయి . విశాఖపట్నం జిల్లా యంత్రాంగం ఆ భూము ల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసింది. ప్రభుత్వ నిర్ణయంతో అసం తృప్తి నేపథ్యం లోనే ప్రభుత్వం తనకు కల్పిస్తున్న భద్రతను వెనక్కి తీసుకోవాలని విశాఖ శారదా పీఠాధిపతి కోరినట్లుగా విశ్లేషకులు భావిస్తున్నారు.

పెన్షనర్లకు ' కమ్యుటేషన్ రికవరీ' నిలిపివేత

○సీఎంకు బొప్పరాజు ధన్యవాదాలు

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) : పెన్షనర్ల కమ్యుటేషన్ పోర్షన్ రికవరీ పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 11 సంవత్సరాలు 3 నెలల గడువు దాటిన పెన్షనర్లకు రికవరీని నిలిపివేయాలని ట్రెజరీ అధికారులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర్ణయంపై ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. యస్. యస్. యన్. పి. శాస్త్రి హర్షం వ్యక్తం చేశారు.

ఇటీవల పెన్షనర్లు గౌరవ హైకోర్టును ఆశ్రయించి, కమ్యుటేషన్ రికవరీ వ్యవధిని 15 సంవత్సరాల బదులు 11 సంవత్సరాలు 3 నెలలకు తగ్గించి, అదనంగా వసూలు చేసిన మొత్తాలను తిరిగి చెల్లించాలని కోరారు. తెలంగాణ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, ఒడిశా, పంజాబ్ వంటి రాష్ట్రాలు ఇప్పటికే ఈ విధానాన్ని అమలు చేస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

ప్రభుత్వ సూచనలు

ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, 2024 అక్టోబర్ 31 నాటికి 11 సంవత్సరాలు 3 నెలల గడువు దాటిన పెన్షనర్ల ప్రాథమిక పెన్షన్ నుండి కమ్యుటేషన్ రికవరీని నిలిపివేయాలని ట్రెజరీ అధికారులకు సూచించింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఎటువంటి రికవరీ జరగరాదని స్పష్టం చేసింది.

ఈ నిర్ణయంపై స్పందించిన ఏపీ జేఏసీ అమరావతి నాయకులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. "ఈ నిర్ణయం వలన రాష్ట్రంలోని వేలాది మంది పెన్షనర్లకు లబ్ధి కలుగుతుంది" అని బొప్పరాజు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

రాష్ట్ర పెన్షనర్ల తరపున, ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యను అభినందించిన నాయకులు, పెన్షనర్ల సమస్యలపై ఈ విధంగా శ్రద్ధ చూపుతూ పరిష్కారం తీసుకువస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు.

శ్రీశైలం శాశ్వత అన్నప్రసాద పథకానికి రూ. 1,10,116 విరాళం

శ్రీశైలం (జర్నలిస్ట్ ఫైల్) : శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న శాశ్వత అన్నప్రసాద పథకానికి కర్నూలు జిల్లాకు చెందిన వడ్డే విశ్వనాథ్ రూ. 1,10,116/- విరాళాన్ని అందించారు. ఈ మొత్తాన్ని దేవస్థానం సహాయ కార్యనిర్వహణాధికారి జి. స్వాములు వారికి అందజేశారు.

దాతకు దేవస్థానం తరఫున తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. శాశ్వత అన్నప్రసాద పథకానికి విరాళాల రూపంలో వస్తున్న సహకారాన్ని దేవస్థానం అభినందిస్తోంది.

ఎలక్ట్రానిక్స్ ఇన్స్ట్రుమెంటేషన్ విద్యార్థులకు బహుమతులు

పెదకాకాని (జర్నలిస్ట్ ఫైల్) : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సైన్స్ కళాశాల కు చెందిన ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్స్ట్రుమెంటేషన్ విభాగానికి చెందిన విద్యార్థులకు పలు పోటీలలో బహుమతులు లభించాయి. విజయవాడలోని సిద్ధార్థ మహిళా కళాశాల నిర్వహించిన స్పార్కిల్ 2024 లో పాల్గొని బహుమతులు పొందారు. తద్వారా ఓవరాల్ ఛాంపియన్ షిప్ ను సాధించినట్లు విభాగాధిపతి ఆచార్య సంధ్య కోల్ తెలిపారు. వక్తృత్వంలో ఎం. ఏసుబాబు ప్రథమ బహుమతి, ప్రాజెక్టు ఎగ్జిబిషన్ లో కె. సీతారామరాజు, అబ్దుల్ బాజీ రెండవ బహుమతి, పిపిటి ప్రజెంటేషన్ లో భాను ప్రకాష్, జూమ్, క్విజ్ లో మంజునాథ్, పూజిత, మోహన రవళి రెండవ బహుమతిని సాధించినట్లు పేర్కొన్నారు. బహుమతులు పొందిన విద్యార్థులను వీసీ ఆచార్య కే .గంగాధర రావు అభినందించారు. ఈ సందర్భంలో విభాగం అధ్యాపకులు డాక్టర్ డి. షర్మిల, ఎం. కళ్యాణి, టి. రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు వాసికి డాక్టరేట్ ప్రదానం

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) : అస్సాంలోని సిల్ చార్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో పరిశోధన చేసినందుకు గుంటూరు కు చెందిన వాకా అంజిరెడ్డికి డాక్టరేట్ డిగ్రీని ప్రదానం చేశారు. డాక్టర్ బాదల్ సోని పరిశోధన పర్యవేక్షణలో డీప్ లెర్నింగ్ ద్వారా బ్రెస్ట్ క్యాన్సర్ కనుగొనడం అనే అంశంపై అంజిరెడ్డి పరిశోధన చేశారు. 22వ స్నాతకోత్సవంలో అంజిరెడ్డికి డాక్టర్ రెడ్డి పట్టాను అందించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, పరిశోధకులు, బంధువులు అంజిరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందించారు.

వైసిపి సోషల్ మీడియా కన్వీనర్లను విచారించిన పోలీసులు



కడప (జర్నలిస్ట్ ఫైల్) : వైసిపి సామాజిక మాధ్యమ కార్యకర్త వర్రా రవీందర్‌రెడ్డి కేసులో ఆ పార్టీకి చెందిన మరికొందరిని పోలీసుల విచారిస్తున్నారు. కడప సైబర్ క్రైమ్ పోలీసుల ఎదుట వైసిపి సోషల్ మీడియా కన్వీనర్లు సునీతరెడ్డి, నిరంజన్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి హాజరయ్యారు. అధికార పార్టీ నేతలపై పెట్టిన అసభ్యకర పోస్టులను వైరల్ చేశారనే ఆరోపణలపై ఈ ముగ్గురినీ విచారించారు. జరిగిన విచారణకు అదే పార్టీకి చెందిన విష్ణువర్ధన్‌రెడ్డి, నరేంద్రరెడ్డి హాజరయ్యారు. ఈనెల 8న పులివెందుల పోలీస్ స్టేషన్‌లో వర్రా రవీందర్‌రెడ్డితో పాటు మరికొందరిపై కేసు నమోదైంది. ఇప్పటికే 15 మందికి పోలీసులు 41ఏ నోటీసులు జారీ చేశారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక చందాదారులుగా చేరాలని అనుకుంటున్నారా? అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

లంగ్ , స్టమక్,పాంక్రియాస్ క్యాన్సర్ పై అవగాహన

ఎస్ రాయవరం మండలం నవంబరు 26 , జర్నలిస్ట్ ఫైల్ : జె.వి.పాలెం గ్రామంలోఅనకాపల్లి జిల్లా ఎస్. రాయవరం మండలం సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి జె.వి.పాలెం గ్రామంలో లంగ్ ,స్టమక్, పాంక్రియాస్ క్యాన్సర్ అవేర్నెస్ మంత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.ఎస్.వి. కె.బాలాజీ ఆదేశాలు మేరకు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్ ఎస్ వి శక్తి ప్రియ పర్యవేక్షణలో నిర్వహించిన అవగాహన శిబిరం ను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పొగాకు ఉత్పత్తులు కు దూరంగా ఉండటం వలన నోటి, లంగ్ క్యాన్సర్ రాకుండా అడ్డుకట్ట వేయగలమని అలాగే ఇక్కడ వున్న వారిలో పొగాకు త్రాగే అలవాటు,గుట్కా, పాన్ మసాలా నమిలే అలవాటు గలవారు వెంటనే ఆపి వేయాలని దీని వలన స్త్రీలలో అయితే గర్భసంచి క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా వుంటాయని,తెల్ల బట్ట ఎక్కువగా అవుతు వాసన రావటం , నెలసర్లు సరిగా రాకపోవటం, రక్త స్రావం ఎక్కువ అవ్వటం లక్షణాలుగా వుంటాయని ,అలాగే మద్యం ను సేవించే అలవాటు ఉన్నవారికి పాంక్రియాస్ క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా వుంటాయని డాక్టర్ ఎస్.ఎస్.వి.శక్తి ప్రియ అవగాహన ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ క్లినిక్ కు హాజరైన ప్రజానీకానికి అవగాహన కల్పించారు. అలాగే ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ క్లినిక్ క్లస్టర్ పర్యవేక్షకులు డాక్టర్ పి.ఎన్.వి.యస్.ప్రసాద్ మాట్లాడుతూ ఆకలి తగ్గి పోవటం ,గొంతు నొప్పి , ఆహారం మ్రింగటం కష్టంగా ఉండటం ,వాంతులు తరుచుగా అవ్వటం ,బరువు తగ్గటం ,తీవ్రమైన కడుపు నొప్పి ,విరోచనం తో పాటు రక్తం పడటం , తీవ్రమైన దగ్గు ,రక్తపు జీర కనిపించటం , వంటి లక్షణాలు వుంటే వెంటనే దగ్గర లోని ఆసుపత్రి కి వెళ్లి డాక్టర్ తో తనిఖీ చేయించుకొని అది క్యాన్సర్ లక్షణాలుగా అనుమానించి నిజనిర్ధారణ పరీక్షలు కొరకు క్యాన్సర్ ఆసుపత్రి కి రిఫర్ చేస్తారని అవగాహన కల్పించారు.అలాగే వీరితో పాటు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎల్.వీణ వాహిని , హెల్త్ సెక్రటరీ కె.విజయ ,ఆశా కార్యకర్తలు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఆర్జీలు పరిష్కరించే దిశలో ప్రయత్నాలు చేయండి

ప్రజలను ఇబ్బందులకు గురి చేయకండి..

అధికారులకు కలెక్టర్ సూచనలు

అమలాపురం నవంబరు 26 , జర్నలిస్ట్ ఫైల్ : ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత పకడ్బందీగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా అందే ప్రతి అర్జీ పైనా ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని గోదావరి భవన్ నందు ప్రజా సమస్యల పరిష్కా ర వేదిక పి.జి.ఆర్. ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషా%శీ%తి, డిఆర్ఓ, మదన్ మోహన్ రావు, డి ఆర్ డి ఎ పి డి శివశంకర్ ప్రసాద్ డ్వామా పీడి మధుసూదన్ ప్రజల నుంచి 180 వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏరోజు కా రోజే తమ లాగిన్ కి వచ్చిన అర్జీలను ఓపెన్ చేయా లని,సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషిచేయాలని అధికారులకు సూచించారు.జిల్లాస్థాయిలోనే కాకుండా మండల,మునిసిప ల్, డివిజనల్ స్థాయిలోనూ అర్జీల స్వీకరణకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసినందున ఈ అవ కాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.డివిజన్, మండల స్థాయిల్లో ప్రజా సమ స్యల పరిష్కార వేదిక కార్యక్ర మాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని జిల్లా కలెక్టరు ఆదే శించారు. ప్రజలు అందజేసిన అర్జీల గూర్చి సంబంధిత జిల్లా, మండల స్థాయి అధికారులతో మాట్లాడి పరిష్కారానికి ఆదేశా లు జారీ చేయాలన్నారు. అర్జీ లు రీ ఓపెన్ కాకుండా సత్వర పరిష్కారం చూపాలని తెలి పారు గ్రామ, మండల స్థాయి లో పరిష్కారం కావలసిన సమస్యల గూర్చి కూడా ప్రజలు జిల్లా కార్యాలయానికి వస్తున్నారని,అందువలన ప్రజలకు డబ్బు,సమయం వృదా అవుతున్నాయన్నారు. ప్రతి సోమవారం జిల్లా కేంద్రం తో పాటు మండల కేంద్రాలలో గల తహశీల్దార్, ఎమ్.పి. డి.ఒ కార్యాలయంల వద్ద ఉదయం 10 గంటల నుండి మద్యా హ్నం 1 గంట వరకు ప్రజా సమస్యల పరిష్కార కార్య క్రమం నిర్వహించ బడుతున్న దనే విషయాన్ని ప్రజలకు తెలి యజేయాలని,గ్రామ స్థాయిలో ప్రచారం చేయాలని జిల్లా కలెక్టరు తెలిపారు.మండల కార్యాలయంలో అందజేసిన ప్రతి ధరఖాస్తుపై చర్యలు తీసు కోవడం జరుగుతుందని, తీసుకున్న చర్యలను సమీక్షిం చడం జరుగుతుందని జిల్లా కలెక్టరు తెలిపారు.కావున అచ్చట కూడా ప్రజలు సమ స్యల పరిష్కారం కొరకు దర ఖాస్తు చేసుకొనవచ్చునన్నా రు. మండల,మున్సిపాలిటీ స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను మాత్రమే జిల్లా స్థాయి పిజిఆర్ఎస్ లో సమ ర్పించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని అందుకు గాను వచ్చిన ప్రతీ అర్జీని అవ గాహన చేసుకోవడం, అర్జీదారు ని వద్దకు వెళ్లి సమస్య గూర్చి మాట్లాడడం,సమస్య సంబంధి త శాఖ పరిధిలోనిది కాకపోతే తెలియజేయడం,అందుకు గల కారణాలను వివరించడం, తదుపరి కార్యాచరణ పై అర్జీ దారునికి అవగాహన కల్పించ డం వంటి అంశాలపై అవగా హన పెంపొందించాలని అధి కారులను జిల్లా కలెక్టరు ఆదే శించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారు లు పాల్గొన్నారు.

నడి రోడ్డు పై నుండి ఆశ్రమానికి అనాధ అవ్వ

తహశీల్దార్ అల్లూరి బాలకిశోర్ నేతృత్వంలో నడిరోడ్డు నుండి వైద్యశాలకు తరలింపు, వైద్యసేవల అనంతరం కురిచేడులోని వీరయ్యపాలెం కరుణా వృద్ధాశ్రమంలో చేర్చిన వైనం.

నవంబరు 26 , జర్నలిస్ట్ ఫైల్ : జాతీయ రహధారి వెంబడి గల ఆంజేనేయ స్వామి గుడి ప్రక్కన గోష్యంగా ఓ ముదుసలి అవ్వను వదిలి వెళ్ళిన విషయంపై , సోమవారం ఉదయం అచేతనంగా రోడ్డుప్రక్కన గల ఆంజేనేయస్వామి గుడి ప్రక్కన నిస్తేజంలో పడి ఉండి.మల,మూత్రాలు విసర్జించి ,మాటలు రాని మూగరోధనతో విలపిస్తున్నా ఆ ముదుసలి అవ్వ దుర్భర పరిస్థితిపై అధికారులు స్పంధించారు.మానవత్వం పరిమళించిన స్థానిక తహశీల్దారు అల్లూరి బాలకిశోర్ విషయం తెలుసుకుని ఉదయం నుండి దాదాపు అయిదు గంటలు ఆ అవ్వ బాగు కోసం కుమారుడిలా తపించారు,సేవలందించారు. రోడ్డుమీదా నిర్జీవంగా పడివున్న ఆ అనాధ అవ్వను ప్రభుత్వ వైద్యశాలకు తరలించి వైద్యశాల సూపరిండెంట్ దేవరాయాదిత్య సహకారంతో వైద్యసేవలు అందించారు.అనంతరం మనం రూరల్ డెవలప్ మెంట్ సొసైటి అధ్యక్యులు సయ్యద్ షాబీర్ హుసేన్ ,యస్ యస్ ఆర్ ట్రస్ట్ అధ్యక్షులు కంచిబాల సుబ్రమణ్యం సహాయ సహకారాలతో,కురిచేడు మండలం వెస్ట్ వీరాయపాలెంలోని కరుణా ఆనాధ వృద్ధుల ఆశ్రమంలో చేర్చేందుకు సిద్ధమయ్యారు.కరుణా ఆనాధ వృద్ధుల నిర్వహకులు కాశయ్యతో సంప్రదించి ఆయనను యర్రగొండపాలెం పిలిపించి,స్థానిక తహశీల్దారు అల్లూరి బాలకిశోర్ ,వైద్యశాల సూపరిండెంట్ యాదిత్య సంస్థ సభ్యుల సమక్షంలో ఆ అనాధ అవ్వను ఆశ్రమానికి అప్పగించారు.ఈ సందర్భంగా తహశీల్దారు అల్లూరి బాలకిశోర్ ,మాట్లాడుతు వృద్ధాప్యంలో తల్లి దండ్రులను భారంగా చూడకూడదని,మన బాధ్యతగా భావించాలని అన్నారు.ఈ సేవా కార్యక్రమంలో విఆర్ ఓ ధానం,విఆర్ ఓ యల్లయ్య,ముస్లీం యూత్ సొసైటి అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ ,విజయ్ ఫౌండేషన్ అధ్యక్షులు సంద్రపాటి విజయ్ కుమార్ ,పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

కాపు కార్తీక వన సమారాధనలో పాల్గొన్న శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్

యానాం నవంబరు 26, జర్నలిస్ట్ ఫైల్ : యానం బైపాస్ లో ఉన్న పెద్దిరెడ్డి కృష్ణ వినాయకరావు కాపు కళ్యాణ మండపంలో యానాం తెలగా(కాపు) అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కాపు కార్తీక వనసమారాధన మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మరియు ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా తోట మాట్లాడుతూ కార్తీక మాసం వచ్చిందంటే వ్రతాలు- నోములు-పూజలు అంతా ఆధ్యాత్మికలో మునిగిపోతారని ప్రకృతి వనభోజనం కార్తీకమాస పూజా- విధుల్లో ముఖ్యమైనదని వనభోజనం ఆచరించడం ఆధ్యాత్మిక-సామాజిక భావనలను పెంచుతుందని ముక్తికే కాదు సమైక్యతకు-చక్కని ఆరోగ్యానికి దోహదపడుతాయని రాజకీయంగా పార్టీల పరంగా వేరువేరు పార్టీలో ఉండొచ్చు గాని సమయం వచ్చినప్పుడు కాపులందరూ ఐక్యమత్యంగా ఉండాలని తెలిపారు. ఎమ్మెల్యే గొల్లపల్లి మాట్లాడుతూ కాపులందరూ ఒక తాటిపై ఉండి కాపు కులానికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని కాపులలో అనేక మంది పేదవారు ఉన్నారని అలాంటి వారికి మనం మందరం చేయుతగా ఉండాలని ఈరోజు ఎమ్మెల్యేగా ఉన్నానంటే కాపు కులంతో పాటు మిగిలిన అన్నికులాలు నాకు ఎమ్మెల్యేగా ఈస్థానాన్ని అందించారని గొల్లపల్లి గంగాధర ప్రతాప్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని పేదవాళ్లందరికీ కుల మతాలకు అతీతంగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ముగ్గుల-ఆటల-డాన్స్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో నల్లా వెంకన్న,కాటంశెట్టి వెంకట రామ్మూర్తి, చిక్కాల నరసింహమూర్తి,కోన సుబ్బారావు,చెక్కల అరుణ్ కుమార్,గుండా బత్తుల ప్రసాద్, బొంగరాల కేదార్నాథ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించాలి

కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబరు 26 , జర్నలిస్ట్ ఫైల్ : ప్రజల సమస్యలపై ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ రోజు ప్రజావాణి లో 70 అర్జీలు రావడం జరిగాయని తెలిపారు. ఆయా దరఖాస్తుల పై ఆయా శాఖాధికారులు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో కొనసాగుతున్న సమగ్ర ఇంటింటి సర్వే పనులు పూర్తిచేయాలని, పూర్తిచేసిన డేటా ను ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. ఎలాంటి తప్పులు జరుగకుండా ఎన్యుమరెటరు సేకరించిన సమాచారాన్ని ఆన్లైన్ లో పొందుపరచాలని కలెక్టర్ తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం, వసతి గృహాల్లో విద్యార్థులకు అందిస్తున్న ఫలహారం, భోజనం, సౌకర్యాలను అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. జిల్లా, మండల స్థాయి అధికారులను ప్రతీ ఒక వసతి గృహానికి ఇన్చార్జి నియమించడం జరిగిందని తెలిపారు. ఆయా అధికారులు వారికి కేటాయించిన వసతి గృహానికి వెళ్లి విద్యార్థులకు అందిస్తున్న వాటిని పరిశీలించాలని తెలిపారు. వారి పర్యటనకు సంబంధించిన వివరాలు, ఫోటోలు గ్రూప్ లో పోస్ట్ చేయాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, వి.విక్టర్, జడ్పీ సీఈవో చందర్ నాయక్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చింతపల్లిలో మండల మహిళ సమైక్య సంకల్పం

అల్లూరి జిల్లా నవంబరు 26 , జర్నలిస్ట్ ఫైల్ : చింతపల్లి స్త్రీ శక్తి భవన్ లో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై జెండర్ రిసోర్స్ సెంటర్ ను వెలుగు ఏపిఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్ ఐ వెంకటేశ్వరరావు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మహిళలు ఎక్కడ కూడా మానసికంగా నలిగిపోవాల్సిన పనిలేదు మీకున్న సమస్యలు మీరు ఈ సెంటర్ కి వచ్చి తెలియపరచుకోవచ్చు మీ సమస్య పరిష్కారానికి చట్టాలు ఉన్నాయి అని చెప్పి చట్టాల కోసం మహిళలకు అవగాహన కల్పించారు, ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలు ఎప్పుడు కూడా ఆర్థికంగా అభివృద్ధి పొందాలి దాని కావలసి ఉన్నాయా వంతు సహకారం మీయొక్క వెలుగు ఏపీఏం ద్వారా మండల కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నట్లయితే నా వంతుగా నేను సహకరిస్తానని అన్నారు, అలాగే మండల రెవిన్యూ ఆఫీసర్ బి,రవికుమార్ మీకు అవసరమైన ధ్రువపత్రలు విషయమే ఆన్లైన్ ద్వారా అప్లై చేసినట్లయితే నీకు అవసరమైన ధ్రువపత్రాలు అందజేస్తామని భరోసా ఇచ్చారు వెలుగు ఏపీఏం శ్రీనివాసు మాట్లాడుతూ మీకు ఏ సమస్య ఉన్న గురువారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 లోపు కార్యాలయానికి వచ్చి నమోదు చేసు కోవాలని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో

రాష్ట్ర శాసనసభాపతి అయ్యన్నపాత్రుడుని కలసిన రాష్ట్ర మాల ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిడియ్య

అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నవంబరు 26 , జర్నలిస్ట్ ఫైల్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిడియ్య ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదములు తెలియజేశారు తనకు ఆంధ్రప్రదేశ్ మాల కార్పొరేషన్ డైరెక్టర్ గా పదవి రావడానికి కారణమైన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసి మరిడియ్య మాట్లాడుతూ నాపై నమ్మకంతో అప్పగించిన రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బాధ్యతలు త్రికరణ శుద్ధితో నిర్వహిస్తానని మరిడియ్య అన్నారు.

యానాం కాపు ప్రభుత్వ ఉద్యోగులు మరియు విశ్రాంత ఉద్యోగుల సంస్థ ఆర్థిక సహాయం

యానం నవంబరు 26 , జర్నలిస్ట్ ఫైల్ : యానంలో యు.డి.సి గా బాధ్యతలు నిర్వహిస్తున్న కనకాల పేట గ్రామంకు చెందిన ఆచంట సుబ్రహ్మణ్య మహేష్ ఇల్లు సోమవారం తెల్లవారుజామున పూర్తిగా అగ్నికిఆహుతి అయినది బాధితునకు అండగా యానాం కాపు ఉద్యోగుల సంస్థ తక్షణ సహాయం 10,000 రూపాయలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కూనంరెడ్డి సూరిబాబు, పుప్పాల నందకుమార్, గీదా సత్యనారాయణ, ఇండుగుల మోహన్, పామర్తి సందీప్,చింతం రామకృష్ణ,తోట వినోద్, దేవన రాజు,కోన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 29 జిల్లా గ్రంథాలయ సర్వసభ్య సమావేశం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబరు 26 , జర్నలిస్ట్ ఫైల్ : ఈ నెల 29 న జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎస్.వంశీ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. 29 నవంబర్ 2024 న జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వ సభ్య సమావేశం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. 2024-25 సంవత్సరం బడ్జెట్ ఆమోదం, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ వంటి అంశాలపై సమావేశం నిర్వహించబడినని తెలిపారు. ఇట్టి సమావేశమునకు అధికారులు, సభ్యులు సకాలంలో హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు.

రైతులకు ఎలెక్ట్రానిక్ కాంటాలను అందజేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబరు 26 , జర్నలిస్ట్ ఫైల్ : కామారెడ్డి నియోజకవర్గం భిక్నూరు మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ఎలక్ట్రానిక్ కాంటాలు ఐకెపి సెంటర్లకు పంపిణీ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ ఇలియాస్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా మహమ్మద్ ఇలియాస్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తుందని అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో తమ ధాన్యాన్ని విక్రయించాలని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా మద్దతు ధర నిర్ణయించి రైతుల నుంచి ధాన్యం కొనుగోలు ప్రభుత్వం చేస్తోందని, కొనుగోలు కేంద్రాల నుండి వడ్లను తరలించడానికి లారీలను ఏర్పాటు చేసి ఎలాంటి ఆటంకం లేకుండా ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తుంది కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ఆర్పీఎం 18 నుంచి 20 వరకు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సన్నరకం వడ్లకు ప్రభుత్వం రూ.500 బోనస్ అందిస్తుందని, ఈ క్రమంలో సన్నరకం, దొడ్డు రకం వడ్ల సేకరణకు వేర్వేరుగా కేంద్రాలను ఏర్పాటు చేశారు అన్నారు జిల్లాలో గుర్తించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కేంద్రాలకు అవసరమైన యంత్రాలు, పరికరాలు అందుబాటులో ఉన్నాయని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు సాఫీగా ఎలాంటి ఆటంకం లేకుండా జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో భీమ్ రెడ్డి. అనంతరెడ్డి. సుతారి రమేష్. యాదవ రెడ్డి. రమేష్ గౌడ్. నౌసిలాల్ నాయక్. సుదర్శన్. స్వామి. లింబాద్రి. దయాకర్ రెడ్డి. గాల్ రెడ్డి. లింగారెడ్డి. నరసింహారెడ్డి. భూమా గౌడ్. నాగరాజు . సిద్దయ్య. సాయిలు. ఐరేన్ సందీప్. కన్నయ్య. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానించిన నాగిరెడ్డిపేట మాజీ జెడ్పిటిసి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబరు 26 , జర్నలిస్ట్ ఫైల్ : దోమకొండ బాలికల పాఠశాలకు నాగిరెడ్డిపేట మండలం ఆత్మకూరు గ్రామ పాఠశాల నుండి పై బదిలీపై వచ్చిన ఉపాధ్యాయురాలు సౌజన్యను సోమవారం నాడు నాగిరెడ్డిపేట మాజీ జెడ్పిటిసి సభ్యుడు మనోహర్ రెడ్డి శాల్వా కప్పి సన్మానించారు. గత ఐదు సంవత్సరాలుగా ఆత్మకూరులో ఉపాధ్యాయురాలుగా సేవలందించి. దోమకొండకు బలి పై రావడంతో ఆయన సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు పాల్గొన్నారు.

అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి : ఎమ్మెల్యే జూలకంటి

మాచర్ల ప్రతినిధి: నవంబరు 26 , జర్నలిస్ట్ ఫైల్ : ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసికట్టుగా పనిచేస్తేనే గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయని మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి అన్నారు.సోమవారందుర్గి మండల పరిధిలోని మండల ప్రజా పరిషత్ భవనంలో ఏర్పాటుచేసిన సాధారణ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలను అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో అభివృద్ధి పదంలో నడిపించాలని అన్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు భేషజాలకు పోకుండా పరస్పర సహకారం సమన్వయంతో ప్రణాళికబద్ధంగా శాఖల వారీగా అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని కోరారు. స్వల్పకాలిక ప్రయోజనాల కొరకు కాకుండా దీర్ఘకాలిక ప్రయోజనాల కొరకు పనులు చేయాలని అధికారులను కోరారు. మండల పరిధిలో శాఖల వారీగా అభివృద్ధికి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన కుప్పాల వెంకటసుబ్బయ్య

సిద్ధవటం మండలం నవంబరు 26 , జర్నలిస్ట్ ఫైల్ : కడప జిల్లా ఇన్చార్జిఎస్పి విద్యాసాగర్ నాయుడు ను సోమవారం తన కార్యాలయంలో ఏపీ పంచాయతీ రాజ్ చాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పల వెంకటసుబ్బయ్య మర్యాదపూర్వకంగా ఎస్పీతో కలిసి శాలువా కప్పి బొకే తో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కుప్పాల వెంకటసుబ్బయ్య తో పాటు రాజంపేట జనసేన సమన్వయకర్త అధికారి దినేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిసిన కందుకూరు ప్రైవేటు హాస్పిటల్ డాక్టర్స్

కందుకూరు, అర్సీ ఇంచార్జ్ నవంబరు 26 , జర్నలిస్ట్ ఫైల్ : కందుకూరు పట్టణం లోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం కందుకూరు పట్టణానికి చెందిన ప్రైవేటు హాస్పిటల్ డాక్టర్స్ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు గారిని మర్యాదపూర్వంగా కలిశారు.ఈ సందర్భంగా డాక్టర్లు పట్టణంలో భద్రత దృష్ట్యా నూతనంగా ఏర్పాటు చేస్తున్న సి.సి కెమెరాలు ఏర్పాటు కొరకు 3.80 లక్షల రూపాయలను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అందజేశారు..ఈ సందర్భంగా పట్టణంలో సీసీ కెమెరా ఏర్పాటుకు తమ వంతు సహాయం అందించిన ప్రైవేట్ హాస్పిటల్ డాక్టర్స్ ను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు..ఈ కార్యక్రమంలో కందుకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఉలవపాడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం

కందుకూరు, అర్సీ ఇంచార్జ్ నవంబరు 26 , జర్నలిస్ట్ ఫైల్ : ఉలవపాడు జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉలవపాడు నందు ప్రిన్సిపాల్ జి. లక్ష్మీ సుధారాణి అధ్యక్షతన రాజనీతి శాస్త్రం మరియు ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో పోలీసు డిపార్ట్మెంట్ వారి సహకారంతో గంజాయి, మాదకద్రవ్యాల నియంత్రణ, సోషల్ మీడియా మరియు సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మత్తుపదార్థాలకు, అంతర్జాలానికి బానిసలు కావద్దని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉలవపాడు ఎస్సై కె. అంకమ్మ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో జరుగుతున్న ఆన్లైన్ మోసాల గురించి వివరిస్తూ సోషల్ మీడియాలో మీయొక్క వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచుకోవాలని, సైబర్ నేరాగాళ్ళ బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. సోషల్ మీడియా వేధికలలో ఇతరులను అసభ్య పదజాలంతో దూషిస్తూ వ్యక్తిత్వహననానికి పాల్పడవద్దని, విద్యార్థులు జీవిత లక్ష్యాన్ని ఎంచుకొని, దాని కొరకు నిరంతరం శ్రమిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు పాల్గొనడం జరిగింది.

శివనామ స్మరణతో మారుమోగిన శివాలయాలు

బుచ్చియ్యపేట మండలం రిపోర్టర్ నవంబరు 26 , జర్నలిస్ట్ ఫైల్ : మండలంలోని నీతయ్యపేట గ్రామంలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో 4వ కార్తీక సోమవారం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి భ్రమరాంబిక మల్లికార్జున స్వామిని దర్శించుకొని అభిషేకాలు నిర్వహించుకున్నారు.శివనామ స్మరణతో శివాలయం మారుమోగాయి. అదేవిధంగా చిట్టియ్య పాలెం, రాజాం, నీలకంఠపురం, బుచ్చియ్య పేట, వడ్డాది, ఎల్బీపీ అగ్రహారం గ్రామాలలో శివాలయాలు శివనామ స్వరముతో మారుమోగాయి.

కృషి విజ్ఞాన కేంద్రం లో పర్యటించిన టీడీపీ బృందం.

బుచ్చియ్యపేట మండలం రిపోర్టర్ నవంబరు 26 , జర్నలిస్ట్ ఫైల్ : బుచ్చయ్యపేట మండలం కొండెంపూడి గ్రామంలో సోమవారం కృషి విజ్ఞాన కేంద్రంలో పర్యటించి అక్కడ విత్తనాలు సేకరణ ఎలా చేసుకోవాలి, కూరగాయలు పెంచే విధానం ఇతర పంటలు ప్రకృతి పద్ధతిలో తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి చేసుకునే విధానం తెలుసుకున్నారు. కృషి విజ్ఞాన కేంద్రాణి పరిశీలించిన విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదల సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గోకివాడ కోటేశ్వరరావు, ఎంపీపీ నాగేశ్వరాదేవి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టర్ తమీమ్ అన్సారియాకి, ఎరిక్షన్ బాబుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన.....

గుండంచర్ల, కలనూతల, సుంకేసుల గ్రామ ప్రజలు..

దోర్నాల, మండల రిపోర్టర్ నవంబరు 26 , జర్నలిస్ట్ ఫైల్ : ఏళ్ల తరబడి బండరాళ్లు తేలిన వెలుగొండ ప్రభావిత గ్రామాల రోడ్డుకు 50 లక్షల రూపాయలతో పనులు ప్రారంభించిన ఎరిక్షన్ బాబు మార్కాపురం నుండి గుండంచర్ల, కలనూతల, సుంకేసుల గ్రామాలకు వెళ్లే రహదారి గుంతలమయమై రాళ్లు

తేలాయి. ఇటీవల ఈ రహదారిని సందర్శించిన జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా గారికి, యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గారికి 3 గ్రామాల ప్రజలు రోడ్డు సమస్యను వివరించారు. దీంతో స్పందించిన కలెక్టర్ తమీమ్ అన్సారియా గారు 50 లక్షల రూపాయలతో రోడ్డు మంజూరు చేయించారు. దీంతో ఈరోజు టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గారు రోడ్డు పనులను ప్రారంభించారు..ఏళ్ల తరబడి జగన్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన వైసీపీ నాయకులు రోడ్డు సమస్యను గాలికి వదిలేశారని, టీడీపీ ప్రభుత్వం రాగానే ఈ రోడ్డుకు మోక్షం కలిగిందన్నారు. అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి, కలెక్టర్ తమీమ్ అన్సారియా గారికి, టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గారికి గ్రామాల ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..

రూట్ మార్చిన రేషన్ మాఫియా....!

త్రిపురాంతకం టు వినుకొండ

వైపు తరలిస్తున్న రేషన్ మాఫియా దుండగులు...

రేషన్ బియ్యం మాఫియాకు అధికారుల అండదండలు మెండు...

త్రిపురాంతకం: నవంబరు 26 , జర్నలిస్ట్ ఫైల్ : యర్రగొండపాలెం నియోజకవర్గం లో పేర్రేగుతున్న రేషన్ బియ్యం మాఫియా గోదం పాయింటు నుండి చౌకదుకాణం వరకు అంతా రేషన్ మాఫియా ఆగడాలే త్రిపురాంతకం మండలంలో మొత్తం 35 చౌక దుకాణాలు ఉండగా వాటికి ప్రతి నెల నిత్యవసర సరుకులు సరఫరా చేసి కార్డుదారులకు పంపిణీ చేస్తారు అయితే గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఎంఎల్ఎస్ గోదం పాయింట్ నుండి చౌక దుకాణాలకు సరఫరా అయ్యే నిత్యవసర సరుకుల రవాణా వాహనం వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్ రూట్ ఆఫీసర్ గా వ్యవహరిస్తారు అలాంటిది గడిచిన వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో అలాంటి రూట్ ఆఫీసర్ ను తొలగించి నేరుగా రవాణా చేసే వాహన కాంట్రాక్టర్ రూట్ ఆఫీస్ వరకు వ్యవహరిస్తారు ఇలా చేయడంపై బాధ్యతలేని రవాణా చేసే వాహన కాంట్రాక్టర్ రేషన్ మాఫియాకు సహకరించి వారు డీలర్ల నుండి కొంత మొత్తం రేషన్ బియ్యాన్ని గోదంలోనే కొనుగోలు చేసి నిలుపుదల చేస్తారు. రేషన్ మాఫియాకు నియోజకవర్గ రాజకీయ నాయకుడి అండదండలు మెండు ఉన్నాయి. అదే తంతు ప్రస్తుత ప్రభుత్వంలో కూడా నడుస్తుందని సామాన్య పేదలైన కార్డు దారులకు కిలో పది రూపాయల చొప్పున డబ్బులు అంటగట్టి భారీగా డీలర్లు ఎండియు ఆపరేటర్లు రేషన్ మాఫియాకు సహకరించి సొమ్ము సొమ్ము చేసుకుంటున్న వైనం ఆ శాఖ అధికారులకు తెలియనిదేమీ కాదని పేదలైన కార్డుదారులు బహిరంగంగానే గ్రామాల్లో చెప్పుకుంటున్నారు దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి రేషన్ మాఫియాకు సహకరిస్తున్న త్రిపురాంతకం మండలంలోని డీలర్లు ఎండియు ఆపరేటర్లు పై ప్రత్యేక అధికారులను నియమించి చర్యలు చేపట్టి పేదలకు న్యాయం జరిగేలా చూడాలని మండలంలోని పేదల కోరుతున్నారు.

నేటి కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి! - సిఐటియు

టంగుటూరు మండల రిపోర్టర్ నవంబరు 26 , జర్నలిస్ట్ ఫైల్ : కేంద్ర ప్రభుత్వ విధానాలపై సంయుక్త కిసాన్ మోర్చా సిఐటియు ఆధ్వర్యంలో నేడు ఒంగోలు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి జి శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి సంకీర్ణ ప్రభుత్వం అయినప్పటికీ ఎటువంటి మార్పు లేదన్నారు. ఎన్డీఏకు భాగస్వామ్యంగా ఉన్న తెలుగుదేశం జనసేన పార్టీల ప్రభుత్వాలు రాష్ట్రంలో అదే విధానాలను అమలు చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా 500 జిల్లాల్లో ఈ నిరసన కార్యక్రమం జరుగుతుందని శ్రీనివాసరావు తెలిపారు. అందులో భాగంగా జరిగే ఈ ధర్నా కార్యక్రమంలో కార్మికులు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. తదనంతరం కరపత్రాల ప్రదర్శన గావించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి రాము వి మోజస్ సుబ్బారావు టంగుటూరు జరుగుమల్లి మండలాలకు సంబంధించిన ఉద్యోగులు కార్మికులు పాల్గొనడం జరిగింది.

సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఉగ్ర

కనిగిరి రిపోర్టర్ నవంబరు 26 , జర్నలిస్ట్ ఫైల్ : ఆరోగ్య పరంగా ఇక్కట్లు పడకూడదు అనే ఉద్దేశ్యంతో పలు అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న 10 కుటుంబాలకు సీఎం సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి లబ్ధిదారులకు అందజేశారు.అమరావతి గ్రౌండ్స్ లో నియోజకవర్గంలోని 10 మందికి 11, 09,948/- చెక్కులు అందజేశారు.పేదల ఆరోగ్యానికి ప్రాముఖ్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి అన్నారు.అత్యవసర పరిస్థితుల్లో వైద్య చికిత్సలు చేయించుకున్న వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చులను తిరిగి వారికి అందజేసి కుటుంబాలకు భరోసా కల్పిస్తున్నట్లు తెలియజేసారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలోనే ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యసేవలు అందేలా పటిష్టమైన చర్యలు తీసుకున్నామని చెప్పారు.

రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జి నవంబరు 26 , జర్నలిస్ట్ ఫైల్ : రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు సాంబశివరావు, బాణాల రామయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక హక్కుల కాలరాసే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ ఆపాలని, ఈ నెల 26 తేదీన కలెక్టరేట్ దగ్గర ఏపీ రైతు సంఘం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా రైతులను కార్మికులను వ్యవసాయ కూలీలను పెడచెవిన పెట్టి దేశ సంపదఅంతా కార్పొరేట్లకు దోచిపెట్టడం జరిగినది రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు అప్పుల పాలవుతున్న ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. వ్యవసాయానికి సరైన బడ్జెట్ లేక గిట్టుబాటు ధర లేక నిల్వ ఉంచడానికి గిడ్డంగులు లేక రైతులు పండించిన పంటలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను కూడా ఇవ్వలేకపోతుందంటే ఈ ప్రభుత్వాలు రైతుల పైన కార్మికుల పైన ఏమాత్రం శ్రద్ధ ఉందో ఒకసారి గమనించాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఆత్మబలిదానాలతో సాధించుకున్న కార్మిక హక్కులను కాపాడాలని వ్యవసాయ కూలీలకు గ్రామస్థాయిలోనే పనులు కల్పించి వారి జీవన ప్రమాణాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి జి.గురునాథం పాల్గొన్నారు.

నాగ చైత్ర జన్మదిన వేడుకలలో పాల్గొన్న దారపనేని

ప్రకాశం జిల్లా బ్యూరో-నవంబరు 26 , జర్నలిస్ట్ ఫైల్ : కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామ పరిధిలోని పోతవరం గ్రామ వాస్తవ్యులు చెనికల ఆవులయ్య, నారాయణమ్మ మనవరాలు, తాతయ్య జంపా శ్రీను, అమ్మమ్మ తిరుపతమ్మ ల మనవరాలు చెనికల నాగార్జున ధర్మపత్ని లక్ష్మి దంపతుల కుమార్తె నాగచైత్ర మొదటి జన్మదిన వేడుకలు విజయవాడలో ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ పాల్గొని చిరంజీవి నాగ చైత్ర ను అక్షింతలతో ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీలు చెనికల పెదమాల కొండయ్య, వెంగమ్మ, చెనికల చిన్న మాల కొండయ్య, శ్రీనివాసులు, నాగేశ్వరరావు, వెంకటయ్య, మానం మల్లికార్జునరావు, బొడ్డు సుధాకర్, చెనికల రామయ్య రామయ్య, మాధవ, రమణ, మనోజ్, మహేష్, శివకృష్ణ, రవి, సురేష్, వెంకటరత్నం సమస్త చెనికల వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని చిరంజీవి నాగ చైత్ర ను అక్షింతలతో ఆశీర్వదించారు.

బడి నుంచే ఉపాధి బాట

కనిగిరి రిపోర్టర్ నవంబరు 26 , జర్నలిస్ట్ ఫైల్ : పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు తమ కాళ్ళ మీద నిలబడి ఉపాధి ఆలోచనలు పెంచుకునే దిశగా ప్రభుత్వం విద్యార్థుల్లో అవగాహన పెంచేందుకు పి.ఎం.శ్రీ పథకం ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కనిగిరి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని కలవ విజయలక్ష్మి పేర్కొన్నారు.సోమవారం కనిగిరిలో వృత్తి విద్యా కోర్సు అయిన బ్యూటీ అండ్ వెల్నెస్ శిక్షణ లో భాగంగా నగరం లోని ఓ బ్యూటీ సెంటర్ నందు విద్యార్థినులకు క్షేత్రస్థాయిలో అవగాహన సదస్సు కార్యక్రమం జరిగింది.ఇందులో భాగంగా అధునాతన పద్ధతుల్లో

సౌందర్య సాధనాలను ఎలా ఉపయోగించాలో శిక్షణ ఇచ్చారు. కాగా ఈ విద్యా సంవత్సరం ఈ పాఠశాల నందు బ్యూటీషియన్, రిటైల్ సర్టిఫికేట్ కోర్సులు 9,10తరగతుల్లో నూతనంగా ప్రారంభించారని ఆమె తెలిపారు. విద్యార్థులు పాఠశాల విద్యను అభ్యసిస్తునే ఉపాధి పై దృష్టి సారించి, ఉన్నతంగా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కోర్సుల పట్ల విద్యార్థులు ఉత్సాహం చూపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్సు శిక్షకులు కె. అది నారాయణమ్మ, కె. జాన్సీ,ఉపాధ్యాయిని లు షేక్ దిల్షాద్ బేగం,ఆదిలక్షమ్మ,విజయలక్ష్మి,పాలవర్ధిని తదితరులు పాల్గొన్నారు.

మరో 3 మార్కెట్ యార్డులకు కొత్త పాలకవర్గం

వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్, నవంబరు 26, జర్నలిస్ట్ ఫైల్ : రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులకు కొత్తగా పాలక వర్గాల నియామకం జరుగుతోంది. ఇందులో భాగంగా సోమవారం మరో 3 మార్కెట్ యార్డులకు నూతన పాలక వర్గాలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటనలో రాష్ట్రంలోని భువనగిరి జిల్లాలోని మోత్కూరు వ్యవసాయ మార్కెట్ యార్డు, సూర్యాపేట్ జిల్లా తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డు, కొత్తగూడెం జిల్లా దమ్మపేట్ వ్యవసాయ మార్కెట్ యార్డులకు ఛైర్మన్, వైస్ ఛైర్మన్లను నియమించినట్లు వెల్లడించారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా దశల వారీగా ఇప్పటి వరకూ 128 వ్యవసాయ మార్కెట్ యార్డులకు కొత్తగా పాలకవర్గాలను నియమించడం జరిగిందన్నారు.

సమస్యల్లో అంగన్‌వాడీ సిబ్బంది

ఆందోళనల దిశగా సమాయత్తం

హైదరాబాద్, నవంబరు 26,జర్నలిస్ట్ఫైల్ : రాష్ట్రంలోని అంగన్వాడీ ఉద్యోగులు అందోళన బాట పట్టేందుకు సమాయుత్తమవుతున్నారు. తమ సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్య వైఖరి పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తమకు న్యాయం చేయాలని అంగన్వాడీ ఉద్యోగ సంఘాలు వలుమార్లు మహిళా, శిశు సంక్షేమ శాఖను కలిసి మొరపెట్టుకున్నా ఫలితం లేకపోవడంతో అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా రిటైర్‌మెంట్ పొందిన అంగన్వాడీ టీచర్లకు 2 లక్షల రూపాయలు, ఆయాలకు లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించినా ఇంత వరకూ దాన్ని అమలు చేయలేదని చెబుతున్నారు. అలాగే అంగన్వాడీ టీచర్లను ఐసీడీఎస్ ప్రాజెక్టు ఉద్యోగిగా కాకుండా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రభుత్వ పే స్కేళ్లను వర్తింప చేయాలని, ఈ ఏడాది జూలై 1వ తేదీ తర్వాత టీచర్లు, ఆయాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

తెలుగు విశ్వవిద్యాలయ ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌గా హనుమంతరావుకు నియా మకపత్రాన్ని అందజేస్తున్న ఉపాధ్యక్షుడు వెలుదండి నిత్యానంతరావు తదితరులు

పాట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌గా ఆచార్య కోట్ల హనుమంతరావు నియామకం

హైదరాబాద్ (నాంపల్లి), నవంబరు 26,జర్నలిస్ట్ ఫైల్ : పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా ఆచార్య కోట్ల హనుమంతరావు నియ మితుల య్యారు. ఈ మేరకు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండి నిత్యానందరావు సోమవారం ఆయన నియామక ఉత్తర్వులు జారీచేసి నియామకపత్రాన్ని హనుమంతరావుకు అందజేసి అభినందించారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం బోధనా సిబ్బంది పాలనా వ్యవ హారాలు, విశ్వవిద్యాలయ భాషాభివృద్ధి పీఠం, నిఘంటు నిర్మాణ శాఖలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ప్రస్తుత ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ఆచార్య వై.రెడ్డిశ్యామల వయసురీత్యా ఈ నెల 30న ఉద్యోగ విరమణ చేయనున్న సందర్భంగా విశ్వవిద్యాలయం లలితకళాపీఠం, రంగస్థల కళల శాఖలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ఆచార్య కోట్ల హనుమంతరావును సోమవారం (25వ తేదీ) నుండి తదుపరి ఉత్తర్వులు జారీచేసేవరకు ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌గా నియ మిస్తున్నట్లు ఆ ఉత్తర్వులో తెలిపారు. సోమవాయం సాయంత్రం ఉపా ధ్యక్షుడి ఉత్తర్వులకు అనుగుణంగా వై. రెడ్డిశ్యామల నుండి కోట్ల హను మంతరావు ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌గా పదవీబాధ్యతలు స్వీకరించారు.

ప్రొహిబిషన్ ఎక్సైజ్ డైరెక్టర్ హరికిరణ్‌తో గెజిటెడ్ అధికారుల సంఘం భేటీ

హైదరాబాద్, నవంబరు 26,జర్నలిస్ట్ ఫైల్ : తెలంగాణ ఎక్సైజ్, ప్రొహిబిషన్ డైరెక్టర్ చెవ్వూరి హరి కిరణ్‌ను సోమవారం ఆ శాఖ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ హరికిరణ్‌కు పూల మొక్కలు, పుష్పగుచ్ఛం అందించారు. డైరెక్టర్‌ను కలిసిన వారిలో గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, మెదక్ డిప్యూటీ కమిషనర్ జె.హరికిషన్, అసిస్టెంట్ కమిషనర్లు శ్రీనివాసరెడ్డి, చంద్రయ్య, గణేశ్, విజయభాస్కర్ రెడ్డి, ప్రదీప్ రావు, ఉజ్వల రెడ్డి, జీవన్ కిరణ్ తదితరులు ఉన్నారు.

3 వరకు ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లింపునకు గడువు

అపరాధ రుసుంతో జనవరి 2, 2025 వరకు అవకాశం

హైదరాబాద్, నవంబరు 26,జర్నలిస్ట్ ఫైల్ : రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకి వార్షిక పరీక్ష ఫీజు చెల్లించడానికి గడువును పెంచారు. నేటి(మంగళవారం)తో గడువు ముగియనుండగా.. ఇప్పటి వరకు 50 శాతం విద్యార్థులు మాత్రమే ఫీజు చెల్లించిన నేపథ్యంలో ఫీజు గడువును డిసెంబర్ 3 వరకు పొడిగించారు. అపరాధ రుసుంతో జనవరి 2, 2025 వరకు అవకాశం కల్పిస్తున్నట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అపరాధ రుసుం రూ. 100తో డిసెంబర్ 4 నుంచి 10వరకు, రూ. 500తో డిసెంబర్ 11 నుంచి 17 వరకు.. రూ. 1000తో డిసెంబర్ 18 నుంచి 24 వరకు అవకాశం కల్పించగా.. రూ. 2000 అపరాధ రుసుంతో డిసెంబర్ 25 నుంచి జనవరి 2, 2025 వరకు చెల్లించడానికి అవకాశం కల్పించారు. అయితే ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 50 శాతం మంది విద్యార్థులు మాత్రమే ఫీజు చెల్లించినట్లు తెలుస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థులకి సంబంధించి వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న వార్షిక పరీక్షల ఫీజు చెల్లించడానికి ఈ నెల 5న షెడ్యూల్‌ను ఇంటర్ బోర్డు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 26 వరకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా వర్షిక ఫీజును చెల్లించడానికి అవకాశం కల్పించగా.. నేటితో గడువు ముగుస్తున్న నేపథ్యంలో గడువును కాస్త డిసెంబర్ 3 వరకు పొడిగించారు.

బిసి హాస్టళ్లలో దయనీయ పరిస్థితులు

ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లపై వ్యతిరేకత

డిసెంబర్ 9లోపు నివేదిక సమర్పణ

బిసి కమిషన్ ఛైర్మన్ నిరంజన్

హైదరాబాద్, నవంబరు 26, జర్నలిస్ట్ ఫైల్ : రాష్ట్రంలోని బీసీ హాస్టల్స్‌లో దయనీయ పరిస్థి తులు నెలకొన్నాయని సాక్షాత్తు బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ తెలిపారు. బీసీ హాస్టల్స్‌లో కనీస సౌకర్యాలను కల్పించాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే తమకు విజ్ఞప్తి చేశారని తెలిపారు. తాము స్వయంగా ఒక బాలికల హాస్టల్‌ను పరిశీలిస్తే అందులో ఒకే రూమ్‌లో 20 మంది బాలికలున్నారని.. ఇటువంటి దయనీయ పరిస్థితుల్లో బీసీ హాస్టల్స్ ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ కమిషన్ తెలంగాణ వ్యాప్తంగా రెండు విడతల్లో 10 ఉమ్మడి జిల్లాల్లో బహిరంగ విచారణను చేపట్టినట్టు తెలిపారు. బహిరంగ విచారణలో భాగంగా 1024 వినతులు వచ్చాయన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని కమిషన్ కార్యాలయంలో బహిరంగ విచారణ కొనసాగించారు. అనంతరం కమిషన్ సభ్యులు తిరుమలగిరి సురేందర్, రాపోలు జయప్రకాష్, బాలలక్ష్మితో కలిసి మీడియాతో మాట్లాడారు. నేడు(మంగళవారం) కూడా విచారణ కొనసాగించనున్నట్టు తెలిపారు.

బహిరంగ విచారణలో దాదాపు 6 వందల మంది వరకు పాల్గొనడం జరిగింది. ప్రజలు, వివిధ కుల సంఘాలు తమ తమ దరఖాస్తులను సమర్పించడం జరిగింది. వివిధ కుల సంఘాల ప్రతినిధులు తమ సమస్యలను, వెనుకబాటు తనాన్ని కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత బీసీ జాబితాలో నుండి తొలగించిన 26 కులాలను తిరిగి చేర్చాలని, గ్రూపులు మార్చాలని, వివిధ కులాల ఫెడరేషన్ల ఏర్పాటు, వాటి బలోపేతం వంటి పలు అంశాలను కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్రంలో సమగ్ర కులగణన 90 శాతం పూర్తయిందన్నారు. మరో ఒకటి, రెండు రోజుల్లో 100 శాతం పూర్తవుతుందన్నారు. హైద రాబాద్‌లో ఇప్పటికే 70 శాతం పూర్తయిందని.. త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్టు చెప్పారు. బీసీల్లో ఏ, బీ, సీ, డీ, ఈ కేటగిరీలుగా ఉన్నారని.. సర్వేలో భాగంగా ఏ కులం వారు ఎటువంటి ఆర్థిక పరిస్థితుల్లో ఉన్నారనేది తెలుస్తుందన్నారు. తద్వారా వారి గ్రూపు మారే అవకాశం ఉంటుందన్నారు. అయితే ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను తాము రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని తెలిపారు. డిసెంబర్ 9న తమ నివేదికను సమర్పిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీల పేరుతో కొందరిని గ్రామ బహిష్కరణ చేస్తున్నారని.. ఇకపై అటువంటి ఘటనలు జరిగితే తాము స్వయంగా విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామ బహిష్కరణ చేసిన వారిపై క్రిమినల్ కేసులను నమోదు చేస్తామని తెలిపారు. కేంద్రం ప్రవేశ పెట్టి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల మూలంగా తమకు నష్టం జరుగుతుందని బీసీలు విజ్ఞప్తి చేస్తున్నారని తెలిపారు. 2 శాతం కూడా లేని వారికి 10 శాతం రిజర్వేషన్లు ఎలా ఇస్తారని ప్రశ్నిస్తున్నారు.

దేశవ్యాప్తంగా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్

5వ స్థానానికి చేరుకున్న తెలంగాణ

కేంద్ర విద్యుత్ మండలి వెల్లడి

హైదరాబాద్, నవంబరు 26, జర్నలిస్ట్ ఫైల్ : దేశవ్యాప్తంగా విద్యుత్ వినియోగం పెరుగుతోంది. దేశ చరిత్రలోనే రికార్డు స్థాయిలో విద్యుత్‌కు డిమాండ్ ఏర్పడింది. ఈ విషయాన్ని కేంద్ర విద్యుత్ మండలి (సీఈఏ) వెల్లడించింది. ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరంలో తొలి 5 నెలల కాలానికి దేశంలోని విద్యుత్ వినియోగం వివరాలను ప్రకటించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుండి ఆగస్టు వరకూ దేశంలో విద్యుత్ వినియోగం జరిగిన తీరు తెన్నులను గూర్చి వివరించింది. జాతీయ రోజు వారీ విద్యుత్ వినియోగానికి సంబంధించి అత్యధిక డిమాండ్ 2.49 లక్షల మెగావాట్లుగా నమోదైంది. ఇది దేశ చరిత్రలోనే రికార్డుగా పేర్కొంది. గత ఏడాది ఇదే కాలానికి దేశ వ్యాప్తంగా విద్యుత్ వినియోగం 2.39 లక్షల మెగావాట్లుగా ఉండి. దీంతో గత ఏడాది కంటే ఈ ఏడాది ఏప్రిల్ నుండి ఆగస్టు నెల వరకూ 10 వేల మెగావాట్ల మేర విద్యుత్ డిమాండ్ లో పెరుగుదల చోటు చేసుకుంది. దేశ వ్యాప్తంగా విద్యుత్ వినియోగంలో ఆగస్టు నెలలో అత్యధికంగా ఉత్తరప్రదేశ్‌లో 29126 మెగావాట్ల మేర డిమాండ్‌తో అగ్ర స్థానంలో ఉంది. తదుపరి దేశ వ్యాప్తంగా విద్యుత్ వినియోగంలో మహారాష్ట్ర 25855 మెగావాట్లు, గుజరాత్ 21918 మెగావాట్లు, తమిళనాడు 17843 మెగావాట్లతో వరుసగా రెండు, మూడు, నాలుగు స్థానాల్లో ఉన్నాయి. ఇక నరాజస్థాన్, కర్నాటక, పంజాబ్ రాష్ట్రాలను అధిక మించి తెలంగాణ ఆగస్టు నెలలో అత్యధికంగా 15573 మెగావాట్లతో రాష్ట్ర చరిత్రలో తొలిసారి 5వ ర్యాంకునకు చేరుకుంది.

పాలకుల స్వీయ నైతికతే దేశ భవిష్యత్తుకు నిర్దేశం

దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్, నవంబరు 26,జర్నలిస్ట్ ఫైల్ : రాజ్యాంగంలో పొందుపరచిన నిబంధనల కన్నా పాలకుల స్వీయ నైతికతే దేశ భవిష్యత్తును నిర్దేశిస్తుందని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. మంగళవారం జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగం రూపకల్పనకు శ్రమించిన మేధావుల కృషిని మంత్రి స్మరించుకున్నారు. స్వాతంత్ర్యానంతరం దశ దిశ లేని భారతదేశానికి నూతన రాజ్యాంగంతో జవసత్వాలు సమకూరి గొప్పగా పురోగమించిందన్నారు. భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఛైర్మన్ డా.అంబేద్కర్ మొదలు వలు కమిటీలకు ఛైర్మన్లుగా వ్యవహ రించిన జవహర్‌లాల్ నెహ్రూ, పటేల్, కృవలాని వంటి వారి సమిష్టి కృషితో రూపొందిన భారత రాజ్యాంగం నేడు ప్రపంచంలోని శక్తివంతమైన రాజ్యాంగాల్లో ఒకటిగా నిలిచిందని మంత్రి పేర్కొన్నారు. రాజ్యాంగ దినోత్సవ స్ఫూర్తితో మన రాజ్యాంగ విలువలు, సిద్ధాంతాలను గౌరవించుకుంటూ ప్రగతిశీల, శాంతియుత భారతాన్ని ఆవిష్కరించుకునేందుకు ప్రజలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. నేడు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల వికాసానికై కాంగ్రెస్ ప్రభుత్వం పనుల జాతరను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

రోజుకో మాట మాట్లాడుతోన్న సిఎం రేవంత్

బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు

హైదరాబాద్, నవంబరు 26,జర్నలిస్ట్ ఫైల్ : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపదవికి దిగజారి రోజుకోమాట మాట్లాడుతున్నారని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈమధ్య కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు సోయి లేకుండా, ఎజెండా లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు. సిఎం ఢిల్లీ పర్యటనకు వెళ్లేముందు ఇష్టాను సారంగా మాట్లాడారని, ఎందుకంటే రేవంత్ రెడ్డి మీద రాహుల్ గాంధీ గరంగరం ఉన్నాడన్నారు. అదానీ దగ్గర తీసుకున్న రూ.100కోట్ల చెక్‌ను వాపస్ ఇస్తున్న అని చెప్పిండు. ఎవరికి భయపడి చెక్ వాపస్ చేశారో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. అగ్రిమెంట్ చేసుకున్నప్పుడు రాహుల్ గాంధీకి ఎందుకు భయ పడ లేదు. చెక్ వాపస్ ఇవ్వకపోతే రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ ఇవ్వనని చెప్పాడా ? అని ప్రశ్నించారు. అదానీ, మోది మీద కాంగ్రెస్ సోకాల్డ్ నాయకులు రకరకాల మాటలు మాట్లా డుతు న్నారన్నారు. చట్టానికి ఎవరూ కూడా చుట్టాలు కారని భారతీయ జనతా పార్టీ స్పష్టంగా చెప్తోంది. దోషులెవరైనా చట్టప్రకారం శిక్షపడు తుందన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు సత్యం కేసును ఎవరైనా ఆపగలిగారా అన్నారు. కాంగ్రెస్ నాయకులు చట్టం గురించి తెలియకుండ మాట్లాడుతున్నారన్నారు. మరో సీనియర్ నేత ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 26, 2024న రాజ్యాం గం 75సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంద ర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాం గంలో ఉన్న విలువలను మరొకసారి స్మరించు కోవడం కోసం రాష్ట్ర పార్టీ కార్యా లయంలో, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో రాష్ట్ర పార్టీ నాయ కత్వం నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు.

నల్గొండ-వరంగల్- ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పూల రవీందర్

ప్రకటించిన 30 ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల జాక్టో

సిపిఎస్ రద్దు కోసం ఎటువంటి దీక్షకైనా సిద్ధం: ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్

హైదరాబాద్, నవంబరు 26,జర్నలిస్ట్ ఫైల్ : రాష్ట్రంలో వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నల్గొండ-వరంగల్-ఖమ్మం ఎమ్మెల్సీ స్థానం నుంచి మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ బరిలో దిగనున్నారు. 30 ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలతో ఏర్పడిన జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్స్(జాక్టో) తరపున తమ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్‌ను ప్రకటించాయి. ఇందుకు సంబం ధించిన వివరాలను జాక్టో ఛైర్మన్ సదానందం గౌడ్, సెక్రటరీ జనరల్ కె కృష్ణుడు జాక్టో నేతలు పర్వతరెడ్డి, ఎం చెన్నయ్య, ఎండీ అబ్దులాల్ల, జి హేమచంద్రుడుతోపాటు పలు సంఘాల నేతలు మీడియాకి తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య సీపీఎస్ అని.. సీపీఎస్ రద్దు కోసం తాను ఎటువంటి దీక్షకైనా సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు.

ప్రస్తుతం కొనసాగుతున్న ఉపాధ్యా యుల్లో 60 శాతం మంది ఉపాధ్యాయులు బాధితులున్నారని అన్నారు. ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ కోసం తాను తప్పకుండా పోరాటం చేస్తానని తెలిపారు. తాను గతంలో టీటీజేఏసీ ఛైర్మన్‌గా ఉన్న సమయంలోనే 2013లో ఎమ్మెల్సీగా పోటీ చేసి విజయం సాధించానని తెలిపారు. ఇప్పుడు మరోసారి తనను పోటీ చేయాలని సంఘాలు కోరడంతో తాను పోటీకి సిద్ధమైనట్టు రవీందర్ తెలిపారు.

పూల రవీందర్‌ను గెలిపించుకోవడం కోసం అన్ని సంఘాలు సమిష్టిగా కృషి చేయనున్నట్టు జాక్టో ఛైర్మన్ సదానందం గౌడ్, సెక్రటరీ జనరల్ కె కృష్ణుడు తెలిపారు.

క్వాలిటీ కంట్రోల్ రిజిస్టర్లు గల్లంతు

జస్టిస్ పిసి ఘోష్ ముందు ఎఐఐలు, డిఇఇలు వెల్లడి

హైదరాబాద్, నవంబరు 26,జర్నలిస్ట్ ఫైల్ : కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ క్వాలిటీ కంట్రోల్ రిజిష్టర్లు గల్లంతు అయ్యాయని, ఉద్దేశ్యం పూర్వకంగానే అవి గల్లంతు చేశారని ఎఐఐలు డిఇఇలు వాంగ్మూలం ఇచ్చారు. సోమవారం జస్టిస్ పినాకిని చంద్ర ఘోష్ 18మంది ఎఐఐలను, డిఇఇలను బహిరంగంగా విచారణ చేశారు. మేడిగడ్డ అన్నారం సుందిళ్ల బ్యారేజీ ల వద్ద పనిచేసిన డిఇఇ ఎఐఐలను విచారించగా మేము ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు క్షేత్ర స్థాయి లోపాలను తెలిపినా ఉన్నతాధికారులు స్పందించడంలో ఆలస్యం జరిగిందని చీఫ్ జస్టిస్ చంద్ర ఘోష్ ముందు వారి ఆశక్తను వ్యక్తం చేశారు. జస్టిస్ అడిగి ప్రశ్నలకు కొంతమంది క్షేత్ర స్థాయి ఇంజనీర్లు సరైన సమాధానాలను చెప్పకుండా దాటవేశారు. విచారణ పరిధిలో ఉండే అంశాలకు మాత్రమే సమాధానాలు చెప్పాల్సి ఉంటుంది. ముందుగా అనుకొని వచ్చి అసంభద్ధమైన సమాధానాలు చెప్పొద్దని జస్టిస్ పలుమార్లు సూచించారు.

ఎఐఐలు డిఇఇలు ఒకే తరహాలో పూర్వ నిర్ధారిత సమాధానాలు ఇస్తూ విచారణను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేశారు. దీంతో చీఫ్ జస్టిస్ చంద్ర గోష్ ఇంజనీర్లపై అసహనం వ్యక్తం చేశారు. ఫీల్డ్‌లో జరిగిన పనులకు సంబంధించిన రిజిస్టర్లపై ఇంజనీర్లతో సంతకాలు తీసుకొని కమీషన్ స్వాధీనం చేసుకున్నది. మేడిగడ్డ 7వ బ్లాక్ నెంబర్ సంబంధించిన ఫీల్డ్ వర్క్ ప్లేస్మెంట్ రిజిస్టర్ లను కమీషన్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కాళేశ్వరంలో జరిగిన పనులపై ప్లేస్మెంట్ రికార్డులు రోజువారిగా చేశారా అని ప్రశ్నించారు. ఒకరోజు పనిని మరొక రోజు నమోదు చేశారని తెలుస్తోంది అని కమీషన్ ప్రశ్నించగా వారు నీళ్ళునమిలారు.

కుంగినటువంటి పిల్లర్లకు సంబంధించిన బ్లాక్ సెవెన్ రిజిస్టర్‌లపై ఇంజనీర్ల సంతకాలు తీసుకొని స్వాధీనం చేసుకున్నారు. 2020లోని కాళేశ్వరం ప్రాజెక్టు మేడిగడ్డ బ్యారేజీ వద్ద డ్యామేజీని గుర్తించి ఉన్నతాధికారులకు నిర్మాణ సంస్థలకు లేఖలు రాసినట్లు కొంతమంది క్షేత్ర స్థాయి ఇంజనీర్లు తెలిపారు.

కామారెడ్డి డెయిరీ కళాశాలకు దొడ్ల డెయిరీ రూ.4 కోట్ల విరాళం

హైదరాబాద్, నవంబరు 26,జర్నలిస్ట్ ఫైల్ : రాష్ట్రంలోని కామారెడ్డి డెయిరీ టెక్నాలజీ కళాశాల అభివృద్ధి నిమిత్తం దొడ్ల డెయిరీ 8 కోట్ల రూపాయల మేర విరాళం ఇచ్చింది. దీనికి సంబంధించి దొడ్ల డెయిరీ బోర్డు ఆమోద పత్రాన్ని సంస్థ సిఇఒ బిపికె రెడ్డి పశు సంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సవ్యసాచి ఘోష్‌కు సోమవారం అందించారు. ఈ విరాళంగా వచ్చిన సొమ్ముతో కాలేజీ భవన మొదటి అంతస్తు నిర్మాణం, ఎన్‌హెచ్44 నుండి కళశాల వరకూ సిమెంట్ రోడ్, కాలేజీ భవనానికి మరమ్మతులు, మినీ డెయిరీ ప్లాంట్ ఏర్పాటు తదితర వాటికి వినియోగించనున్నారు. ఈ విషయాన్ని బిపికె రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ శరత్ చంద్ర మాట్లాడుతూ ఈ వసతుల కల్పనతో రాబోయే కాలంలో కళాశాలో ఎంటెక్ కోర్సును ప్రారంభించే అవకాశం ఉందన్నారు. అలాగే విద్యా ప్రమాణాలు మెరుగుపడి విద్యార్థుల్లో నైపుణ్యం కూడా పెరుగుతుందని తెలిపారు.

మైనర్ బాలిక ఇన్‌స్టాగ్రాంలో ఫేక్ ప్రొఫైల్..

మార్ఫింగ్ ఫోటోల పంపిణీ

సైబర్‌క్రైం పోలీసులకు చిక్కిన కి'లేడి'

హైదరాబాద్, నవంబరు 26,జర్నలిస్ట్ ఫైల్ : ఒకేచోట వుండే ఓ యువతి, మరో మైనర్ బాలిక చిన్న విషయంలో గొడవ పడడంతో దీనిపై కక్ష పెంచుకున్న యువతి స దరు బాలిక ఇన్‌స్టాగ్రాంలో ఫేక్ ప్రొఫైల్ సృష్టించి ఆమె ఫోటోలను అశ్లీలంగా మార్ఫింగ్ చేసి తెలిసిన వారందరికీ పంపిన ఉదంతం ఇది. ఈ కేసులో కిలాడి నేరగత్తె గా మారిన యువతిని సైబర్ క్రైం పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సైబర్ క్రైం అధికారులు మీడియాకు వెల్లడించారు. తూర్పు, పశ్చిమ మండలంలో నివసించే ఓ యువతి (21) ఆమె వుండే చోట నివసించే బాలిక (17) స్నేహితులు. అయితే ఒక విషయంలో ఇద్దరి మధ్య తగాదా ఏర్పడింది. దీ ంతో ఆ యువతి బాలికపై కక్ష పెంచుకుంది. అనంతరం ఆమె ఇన్‌స్టాగ్రాంలో ఫేక్ ప్రొఫైల్ సృష్టించింది. దీని తరువాత ఆ బాలిక ఫోటోలను అశ్లీలంగా మార్ఫింగ్ చేసి బాలిక స్నేహితులు, సన్నిహితులకు పంపింది. దీనిపై బాలికతో పాటు ఆమె కుటుంబీకులు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై రంగంలో దిగిన సైబర్ క్రైం పోలీసులు బాలిక ఫోటోలను మార్ఫింగ్ చేసిన యువతిపై సైబర్ క్రైంలోని చట్టాలతో పాటు పోస్కో చట్టం కూడా అమలు చేసి అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. ఈ సందర్భంగా బాలిక ఫోటోలను మార్ఫింగ్ చేసేందుకు వాడిన యువతి సెల్‌ఫోన్‌ను జప్తు చేశారు. ఈ కేసులో ఆ యువతి తప్పు చేసినట్లు సైబర్ క్రైం పోలీ సులు సాంకేతికంగా పక్కా ఆధారాలు కోర్టుకు సమర్పించారు.

పారిశ్రామికరంగ అంచనాకు వార్షిక సర్వే ఉపయోగం

ఎన్ఎస్ఓ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ వి. అజిత్‌కుమార్

హైదరాబాద్, నవంబరు 26,జర్నలిస్ట్ ఫైల్ : స్థూల దేశీయోత్పత్తికి పారిశ్రామిక రంగాన్ని అంచనా వేసేందుకు పరిశ్రమల వార్షిక సర్వే ఎంతగానో ఉపయో గపడుతుందని డిప్యూటీ డైరెక్టర్ జనరల్ వి. అజిత్ కుమార్ అన్నారు. సోమవారం హైదరాబాద్ రెడ్‌హిల్స్‌లోని ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీలో, ఎన్ఎస్ఓ ప్రాంతీయ కార్యాలయ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ వి. అజిత్ కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అంశాలను చర్చించారు. ఎఎస్ఐ పోర్టల్‌కు సంబంధించిన అవగాహన పొందిన అనేక మంది ఫ్యాక్టరీ సిబ్బంది సమావేశానికి హాజరు అయ్యారు. ఎస్ఐ రిటర్న్‌ను సంకలనం చేసే పద్ధతిపై శిక్షణ ఇచ్చారు. వర్కింగ్‌క్యాపిటల్, రుణాలు, ఉపాధి, ఖర్చులు, రశీదులు, ఇన్‌పుట్ అంశాలు, ఉత్పత్తులు, ఉప ఉత్పత్తులు అనేక పారమితులకు సంబంధించిన సమావేశాన్ని సేకరిస్తుందన్నారు. గణాంకాల చట్టం కింద సేకరణ చట్టబద్ధమైన నిబంధనలను సంబంధించిన ఫ్యాక్టరీ సిబ్బందికి కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరక్టర్ శివపార్వతిరెడ్డి, గురుస్వామి, రమేష్‌మెండు, సీనియర్ అధికారులు సుజాతతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో సిపిఎస్ ఎంప్లాయీస్ యూనియన్

యూన

సంభాల్ అల్లర్లలో సమాజ్‌వాది ఎంపి

25 మంది అరెస్టు, 400 మందిపై కేసులు

సంభాల్(యుపి), జర్నలిస్ట్ ఫైల్ : సంభాల్‌మసీదు సర్వేకు వెళ్లిన అధికారుల బృందంపై రాళ్లురువ్వడం ఆపై కాల్పులుజరిగిన ఘటనలో మొత్తం పోలీసులు ఇప్పటివరకూ 25 మందిని అరెస్టు చేసారు. సుమారు 400 మందిపై ఏడు కేసులు నమోదుచేసారు. వారిలో సమాజ్‌వాదిపార్టీ ఎంపి జియావుర్ రహమాన్ బార్క్ కూడా ఉన్నారు. ఆయన పార్టీ సన్నిహితుడు ఇక్బాల్ మహమూద్ సన్ నవాబ్ సుహైల్ ఇక్బాల్‌లు కూడా కేసులో ఉన్నట్లు అధికారులు తెలిపారు. కోర్టు ఆదేశాలతో నిర్వహించ తలపెట్టిన సర్వే సందర్భంగా స్థానికులు పోలీసుల మధ్య తీవ్రస్థాయిలో ఘర్షణలు చెలరేగిన సంగతి తెలిసిందే. ముఘల్ కాలం నాటి షామి జామా మసీదులో ఆదివారం ఉదయం సర్వే సందర్భంగా పెద్ద ఎత్తున ఘర్షణలు చెలరేగియా. ఇపుడు ఈ మసీదును దేవాలయం కూల్చి కట్టారన్న అభియోగాలతో కోర్టు సర్వేకు ఆదేశించింది. నిరసనకారులు కొన్ని వాహనాలను కూడా దగ్ధంచేసి పోలీసులపై రాళ్లురువ్వారు. ఈ సందర్భంగా పోలీసులు అల్లరిమూకను చెదరగొట్టేందుకు టియర్‌గ్యాస్‌ను కూడా ప్రయోగించారు. 20మందికిపైగా పోలీస్ సిబ్బంది గాయపడ్డారు. వీరిలో ఒక కానిస్టేబుల్ పరిస్థితి విషమంగా ఉంది. ఎస్‌పి కిషన్‌కుమార్ మాట్లాడుతూ నిరసనకారులను డ్రోన్‌ఫుటేజి ద్వారా గుర్తించినట్లు తెలిపారు. జాతీయ భద్రతాచట్టం పరిధిలో వీరిపై కేసులు నమోదు చేసామన్నారు. దీనిపై సమాజ్‌వాదిపార్టీ ఎంపి బార్క్ మాట్లాడుతూ ఈసంఘటనకు పూర్తిగా పోలీసులే బాధ్యులని ఆరోపించారు. తమపై దాడి కుట్రలో భాగమేనన్నారు. పోలీసులపై హత్యకేసు నమోదు చేయాలని, ప్రైవేటు ఆయుధాలతో వచ్చి తమపై కాల్పులు జరిపారని, ప్రభుత్వ ఆయుధాలు కానే కావన్నారు. ఈకుట్రలో ముస్లింలను చేర్చారని వారిపైనే కాల్పులు జరిపి హతమార్చాలని చూసారన్నారు. ముస్లింలపై జరిగిన దాడి ప్రభుత్వదాడి అని సమాజ్‌వాదిపార్టీచీఫ్ అఖిలేష్ యాదవ్ అన్నారు. దాడి సంఘటన జరిగిన రోజున మా ఎంపి జియావుర్ రెహమాన్ ఆప్రాంతంలో లేనేలేరని అయినా కూడా ఆయనపై కేసు నమోదుచేసారని, మావద్ద అన్ని వీడియోలున్నాయని, ఇది కేవలం ప్రభుత్వం చేసిన దాడి మాత్రమేనని ఆరోపించారు. సంభాల్‌లో సమాజ్‌వాదిపార్టీకి ఉన్న పట్టును నిస్తేజ పరిచేందుకు ప్రభుత్వం ఈ కుట్రలుచేస్తోందని ఆరోపించారు. యుపిలోనికన్నౌజ్‌నుంచే ఎంపి అయిన యాదవ్ బిజెపిప్రభుత్వం ఒక వ్యూహాత్మకంగా కుట్రచేస్తోందనిఆరోపించారు. సంభాల్ ప్రాంతంలో ఇంటర్నెట్ సేవలను నిలిపివేసారు. సోమవారం 12వ తరగతివరకూ ఉన్న స్కూళ్లన్నింటినీ మూసివేసారు. ఈ సంఘటనపై నడుస్తున్న కేసులో న్యాయవాది మాట్లాడుతూ 1529లో ముఘల్ చక్రవర్తి బాబర్ ఇక్కడ ఉన్నదేవాలయాన్ని కూల్చివేసి మసీదు నిర్మించినట్లు రికార్డులు చెపుతున్నాయని అన్నారు. చరిత్రాత్మక నిజాలనున దాచిపెడుతున్నారని, ప్రార్థనామందిరాల పవిత్రతను దెబ్బతీస్తున్నారని 1991లో ఆరాధనా మందిరాలచట్టం ప్రకారం వీటిపవిత్రతను కాపాడాలని ఉందన్నారు. న్యాయవాది విష్ణుశంకర్‌జైన్ మాట్లాడుతూ సర్వేబృందం ఈస్థలంలో సమగ్ర సర్వేచేసిందని, విడియో, ఫోటోలు కూడా తీసారని కోర్టుమార్గదర్శకాలను అనుసరించినట్లు చెప్పారు. నివేదిక ఈనెల 29వ తేదీకల్లా కోర్టుకు అందచేయడం జరుగుతుందన్నారు.

మహారాష్ట్ర పిసిసీచీఫ్ నానాపాటోల్ రాజీనామా

కాంగ్రెస్ ఓటమికి నైతికబాధ్యతగా వైదొలగుతున్నట్లు ప్రకటన

ముంబయి, జర్నలిస్ట్ ఫైల్ : మహారాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ నానాపాటోల్ పిసిసి చీఫ్ పదవినుంచి వైదొలిగారు. మహావికాస్ అగాఢి ఇటీవల జరిగిన అసెంబ్లీఎన్నికల్లో ఘోరంగా దెబ్బతినడం దీనికితోడు కాంగ్రెస్ పార్టీకి సైతం విఘాతం కలగడంతో ఈ ఓటమికి నైతిక బాధ్యతవహిస్తూ వైదొలుగుతున్నట్లుప్రకటించారు. నానాపాటోల్‌కూడా తన నియోజకవర్గం సకోలి నుంచి అతితక్కువ మెజార్టీ అంటే 208 ఓట్ల తేడాతో గెలిచారు. 2021లో పాటోల్ మహారాష్ట్రచీఫ్‌గా బాధ్యతలుచేపట్టారు. ఆనాడు బాలాసాహెబ్ తోరట్‌నుంచి పిసిసి చీఫ్ పదవిని చేపట్టారు. లోక్‌సభ ఎన్నికల్లో మంచి పనితీరు చూపించిన కాంగ్రెస్ ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం చతికిలపడింది. మొత్తం 17 స్థానాల్లో పోటీచేస్తే 13 లోక్‌సభ స్థానాల్లో కాంగ్రెస్ గెలిచింది. ఎంవిఎ మిత్రులందరికంటే ఎక్కువ సీట్లు సాధించింది. అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం సీట్ల పెంపకం కుదరకపోవడం వల్లనే కాంగ్రెస్ పార్టీ దెబ్బతిన్నదని పాటోల్ చెపుతున్నారు. శివసేనథాకరే, ఎన్సీపీ శరద్‌పవార్ పార్టీలమధ్య సీట్ల పంపకంలో తేడాలే పార్టీ ఓటమికి కారణమయిందని కాంగ్రెస్‌నేతల వాదనగా ఉంది. టీమ్‌థాకరే అయితే పాటోల్ సీట్ల పంపకాల్లో జోక్యంచేసుకోవడాన్ని సుతారము ఇష్టపడలేదు. ఎన్నికల ఫలితాలకు రెండురోజుల ముందుకూడా పాటోల్ ఎంవిఎ ప్రభుత్వం వస్తుందని కాంగ్రెస్ ఆధ్వర్యంలోనేనడుస్తుందని చెపుతూ వచ్చారు. ఈ వ్యాఖ్యలు శివసేన థాకరే నేత సంజయ్‌రౌత్ ఎంతమాత్రం అంగీకరించలేదు. బిజెపి ఆధ్వర్యంలోని మహాయుతి ఈసారి ఎన్నికల్లో భారీ విజయం సాధించింది. 235 స్థానాలు గెలిచి ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఎంవిఎ సుదూరంగా నిలిచింది. కేవలం 49 స్థానాలు మాత్రమే గెలుచుకోగలిగింది.

మందుపాతరల వినియోగాన్ని నిలిపివేయండి

ఐక్యరాజ్య సమితి చీఫ్ ఆంటోనియో గుటెరస్

కాంబోడియా, జర్నలిస్ట్ ఫైల్ : అనేక దేశాల్లో మందుపాతరల ఉత్పత్తి, వినియోగం పెరుగుతుండడంపై ఐక్యరాజ్య సమితి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. యాంటీపర్సనల్ ల్యాండ్‌మైన్స్ ఉత్పత్తిని, వినియోగాన్ని నిలిపివేయాలని ఐరాస చీఫ్ ఆంటోనియో గుటెరస్, పోప్ ఫ్రాన్సిస్ ప్రపంచ దేశాలకు పిలుపునిచ్చారు. కాంబోడియాలో ఏర్పాటు చేసిన ఓ సదస్సులో గుటెరస్ మాట్లాడుతూ ఒట్టావా ఒప్పందం అమలు చేయని కొన్ని దేశాలు వాటి వినియోగాన్ని పునరుద్ధరించుకోవడం వల్ల ముప్పు మరింత పెరుగుతోందన్నారు. రష్యా, మయన్మార్, ఇరాన్, ఉత్తర కొరియా దేశాల్లో మందుపాతరల వినియోగం ఇంకా కొనసాగుతోంది. వీటితోపాటు కాంబోడియా, భారత్, మయన్మార్, పాకిస్థాన్, గాజాలోనూ వీటిని వినియోగిస్తున్నారు. మందుపాతర కారణంగా గతేడాది ప్రపంచ వ్యాప్తంగా 5,757మంది మృతి చెందడం లేదా గాయపడినట్లు 'లాండ్‌మైన్ మానిటర్' నివేదిక వెల్లడించింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలోనూ వీటి వినియోగం భారీగా కనిపిస్తోంది. ఉక్రె యిన్‌లో పుతిన్ సైన్యం వీటిని భారీగా వినియోగిస్తుండగా ఇటీవల ఉక్రెయిన్‌కు యాంటీపర్సనల్ ల్యాండ్‌మైన్స్‌ను ఇవ్వాలని అమెరికా కూడా నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే ల్యాండ్‌మైన్స్ వాడకంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన ఐరాస చీఫ్ గుటెరస్.. వీటి ద్వారా పౌరులకు తీవ్ర ప్రమాదం పొంచి ఉందన్నారు. ఘర్షణలు ముగిసినప్పటికీ ఈ ఆయుధాల ముప్పు తర్వాతి తరాలను భయాందోళనలకు గురి చేస్తాయన్నారు.

షిండేసేన శాసనసభా పక్షనేతగా ఏక్‌నాథ్‌షిండే

ముంబయి, జర్నలిస్ట్ ఫైల్ : మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే తాజాగా షిండేసేన శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నికయానయరు. 57 మంది ఎమ్మెల్యేలు ఈ సమావేశానికి హాజరయ్యారు. ముంబయిలోని సబర్బన్‌లో ఒక హోటల్‌లో సమావేశం అయిన ఎమ్మెల్యేలంతా షిండేను తమ నేతగా ఎన్నుకున్నారు. అనూహ్య విజయానికి షిండే కృషి కీలకమని ప్రశంసిస్తూ ఒక తీర్మానం, ప్రధాని నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్‌షాలు ఇచ్చిన మద్దతుకు కృతజ్ఞతలు చెపుతూ మరో తీర్మానం ఆమోదించారు. మహాయుతి అలయన్స్‌పై మహారాష్ట్రప్రజలు ఎంతో నమ్మకం ఉంచి గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ మూడో తీర్మానం ఆమోదించారు. నియోజకవర్గాల్లో ప్రజల సమస్యలను పరిష్కరించడంపై ముందు శ్రద్ధచూపించాలని ఇప్పటినుంచే నియోజకవర్గాలకు వెళ్లాలని షిండే ఎమ్మెల్యేలనుద్దేశించి ప్రసంగిస్తూ చెప్పారు. ఓటర్లపట్ల ఎంతో నిజాయితీగా ఉండాలని, ముంబయి చుట్టూ తిరగడం మానేసి నియోజకవర్గాల్లో కృషిచేయాలని ఆయన కోరారు. ప్రజల అభిప్రాయాలను గౌరవించాలని, మనకు భారీమెజార్టీ ఇచ్చిన వారిని మనం ఆదరించాలని ఆయన చెప్పారు. మహాయుతి ఇపుడు మరింత శక్తివంతంగా మారిందని, మిత్రులపై ఎవ్వరూ ఎలాంటి వ్యాఖ్యలు విమర్శలు చేయవద్దని అపోహలకు దారితీస్తుందని చెప్పారు. లడ్కీబహిన్ యోజన కింద మహిళలకు 2100 రూపాయలు తమ ప్రభుత్వం ఇస్తుందని ఇదే కూటమి విజయానికి దోహదం చేసిందన్నారు. నన్ను ఎన్నుకోవడంపట్ల సోదరీమణులందరికీ రుణపడి ఉన్నానన్నారు. మీకు హామీ ఇచ్చినట్లే రూ.2100 అందరికీ ఇస్తామని ఆయన భరోసా ఇచ్చారు. తమ ప్రభు త్వం సామాన్య ప్రజల ప్రభుత్వమని మహారాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని షిండే చెప్పారు.

భీకరంగా మారిన ఉక్రెయిన్ యుద్ధం..

వందల కొద్దీ గ్లైడ్ బాంబులు ప్రయోగిస్తున్న రష్యా

కీవ్, జర్నలిస్ట్ ఫైల్ : రష్యా తమపై వందలకొద్దీ గ్లైడ్ బాంబులను ప్రయోగిస్తోందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెల్‌న్‌స్కీ వెల్లడించారు. గత వారం 800 కెఎబి శ్రేణికి చెందిన 1500 కిలోల బరువున్న బాంబులతో దాడులు చేసినట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్‌కు మెరుగైన ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ అవసరమని ఆయన వ్యాఖ్యాంచారు. ఈ విషయాన్ని ఇండిపెండెంట్ పత్రిక కథనంలో పేర్కొంది. 'ఉక్రెయిన్ కొత్త ఆయుధాల పరీక్షా కేంద్రం కాదు. కానీ, రష్యా మాత్రం మా ప్రజలను చంపడం కొనసాగిస్తోంది. భయభ్రాంతులను సృష్టించడంతోపాటు బలహీనపరుస్తోంది' అని జెల్‌న్‌స్కీ పేర్కొన్నారు. గతవారం రష్యా ఓరెష్నిక్ హైపర్‌సోనిక్ క్షిపణితోపాటు ఖండాంతర క్షిపణితో కూడా ఉక్రెయిన్ నగరాలపై దాడులు చేసింది. దీంతో యుద్ధం మరింత తీవ్రమైంది.

రష్యాపై విరుచుపడిన స్ట్రామ్ షాడోలు: కొన్నాళ్ల క్రితం బ్రిటన్ అందించిన స్ట్రామ్ షాడో క్షిపణులతో ఉక్రెయిన్ దళాలు రష్యాపై దాడులు చేశాయి. విమానం నుంచి దాదాపు 12 క్షిపణులు ప్రయోగించడంతో 500 మంది ఉత్తర కొరియా సైనికులు చనిపోయినట్లు డెయిలీ మెయిల్ కథనంలో పేర్కొంది. దీంతోపాటు ఒక లెఫ్టినెంట్ జనరల్ స్థాయి అధికారితో సహా 18 మంది రష్యా ఆఫీసర్లు చనిపోయినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై మాస్కో నుంచి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఉత్తర కొరియాకు చెందిన ఓ జనరల్ కూడా గాయపడినట్లు తెలుస్తోంది. రష్యా లోపలి భూభాగాలను లక్ష్యంగా చేసుకొని ఈ క్షిపణులను ప్రయోగించడం ఇదే తొలిసారి. మరియినో అనే ప్రాంతంలో ఈ దాడది జరిగింది. అమెరికాకు చెందిన గ్లోబల్ డిఫెన్స్ కార్పొరేషన్ కూడా ఈ దాడిని ధ్రువీకరించింది. ప్రస్తుతం 10,000 మంది ఉత్తర కొరియా సైనికులు రష్యాలో పోరాడుతున్న విషయం తెలిసిందే.

రోప్‌వే ప్రాజెక్టుతో మాకు ఉపాధికరవు

వైష్ణోదేవి మందిర ప్రాంతంలో ఆందోళనలు

కాట్రా, జర్నలిస్ట్ ఫైల్ : వైష్ణోదేవి మందిరానికి వెళ్లే రోప్‌వే ప్రాజెక్టు స్థానికుల్లో తీవ్ర ఆందోళనలు రేకెత్తించింది. చిన్నపాటి షాప్ కీపర్లు, గుర్రపు సవారీలు, కార్మికులు, స్థానిక వర్తకులు తీవ్ర నిరసన వ్యక్తంచేస్తూ ప్రదర్శన నిర్వహించారు. జమ్ములోని కాట్రా బేస్ క్యాంప్‌లో ఈ నిరసన ప్రదర్శననిర్వహించారు. జమ్ముకాశ్మీర్‌లోని రైసీ జిల్లాలో జరిగిన ఈనిరసన ప్రదర్శన ఉద్రిక్తంగా మారడంతో అనేకమంది గాయాలపాలయ్యారు. శ్రీమాతావైష్ణోదేవిబోర్డు 250 కోట్లతో ప్యాసింజర్ రోప్‌వే ప్రాజెక్టుకు శ్రీకారంచుట్టింది. తారాకోటే మార్గ్‌నుంచి సంజిచాట్‌కు ఈ రోప్‌వే నిర్మించనున్నది. 2.4కిలోమీటర్ల రోప్‌వే సాయంతో కేవలం ఆరునిమిషాల్లోనే మందిరానికి చేరుకునే అవకాశం కలుగుతోంది. దీనివల్ల యాత్రీకులకు మేలుజరుగుతున్నది. ప్రత్యేకించి వయోవృద్ధులకు ఎంతో మేలు చేస్తుందని చెపుతుంటే స్థానికులు మాత్రం ఈప్రాజెక్టువల్ల తమ జీవనోపాధి దెబ్బతింటుందని వాదిస్తున్నారు. వందలాదిమంది షాప్‌కీపర్లు, పోర్టర్లు, పోనీ సర్వీస్‌రైడర్లు ఈ బైఠాయింపు నిరసనలో పాల్గొన్నారు. భారత్‌మాతాకి జై అంటూ తమ నిరసనను తెలియజేసారు. ఈప్రాజెక్టు సాంప్రదాయంగా వస్తున్న రూట్‌ను బైపాస్‌చేస్తుందని దీనివల్ల తమకు ఉపాధి కరవవుతుందని చెపుతున్నారు. షాప్‌కీపర్ల సంఘం అధ్యక్షుడు ప్రభాత్ సింగ్ మాట్లాడుతూ ఈ రోప్‌వే ప్రాజెక్టును మేం ఆమోదించబోమని, అమలు కానీయబోమని స్పష్టంచేసారు. మూడేళ్లుగా ఈప్రాజెక్టును తాము వ్యతిరేకిస్తున్నామని అన్నారు. సిఆర్‌పిఎఫ్ వాహనాన్ని కూడా నిరసనకారులు అడ్డగించారు. కాట్రాలోని ప్రధాన బస్‌స్టాప్‌ను కూడా నిలిపివేసారు. ఇక్కడినుంచే వైష్ణోదేవి మందిరానికి వెళ్లాల్సి ఉంటుంది. ఏటా 80 లక్షలమందికిపైగా యాత్రీకులు వైష్ణోదేవి మందిరానికి వస్తుంటారు. ఈనెల 22వ తేదీ నుంచే ఈసంఘాలు 72 గంటల బంద్‌కు పిలుపుపిచ్చాయి. మరోరోజు పొడిగించాయి. ప్రాజెక్టును పూర్తిగా నిలిపివేయాలని, ఆర్థికనష్టాలకు పరిహారం ఇవ్వాలని డిమాండ్‌చేసారు. ఇప్పటి వరకూ 13 కిలోమీటర్ల ట్రెక్కింగ్ రూటులో మందిరానికి వెళ్లాల్సి వచ్చేది. ఇపుడు ఈ రోప్‌వే సాయంతో కేవలం ఏడు నిమిషాల్లోనే మందిరప్రాంతానికి చేరుకునే వీలు కలుగుతున్నది.

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి పక్షపాత ధోరణి తగదు

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ

లక్నో, జర్నలిస్ట్ ఫైల్ : ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో న్యాయస్థానం ఆదేశాలతో ఓ ప్రార్థనా మందిరంలో సర్వే నిర్వహిస్తుండగా హింస చెలరేగింది. ఈ ఘర్షణలో పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ స్పందించారు. అధికారంలో ఉన్న బిజెపిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సంభాల్‌లో జరిగిన హింసాత్మక ఘటనపై విచారణ వ్యక్తం చేస్తున్నా. బిజెపి ప్రజలపై నిర్లక్ష్యం వహిస్తోంది. ప్రజలు అధికారం ఇచ్చింది చీలికలు సృష్టించడానికేనా? దేశ ప్రయోజనాలను మరిచి, మతాలు, వర్గాల మధ్య ఆ పార్టీ చిచ్చుపెడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం పక్షపాత ధోరణి చూపడం ఆందోళనకరం. దయచేసి ఈ విషయంలో సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలని కోరుతున్నాను. బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను అని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. అన్ని పార్టీల సలహాలు తీసుకోకుండా పాలనా యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది. ఇది ప్రస్తుత పరిస్థితిని మరింత దిగజార్చుతోంది. ప్రజల మరణాలకు దారి తీసింది. ఈ ఘటనపై బిజెపి ప్రభుత్వమే బాధ్యత వహించాలి అని రాహుల్ డిమాండ్ చేశారు. కుల, మత ద్వేషాలు లేకుండా భారతీయులంతా ఐకమత్యంగా ఉండాలని రాజ్యాంగం చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. కాగా జిల్లా కేంద్రం సంభాల్‌లో ఓ ప్రార్థనా మందిరాన్ని సర్వే చేయాలంటూ కోర్టు ఆదేశించింది. ఈ సర్వే కొనసాగుతున్న సమయంలో అల్లర్లు చెలరేగాయి. స్థానికులు పోలీసులపై రాళ్లతో దాడికి పాల్పడ్డారు. పోలీసులు, అధికారుల వాహనాలకు నిప్పంటించారు. అక్కడ జరిగిన ఘర్షణల్లో ముగ్గురు యువకులు మృతిచెందగా, మరో వ్యక్తి ఆసుపత్రిలో చికిత్సపొందుతూ ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై తాజాగా స్పందించిన రాహుల్ గాంధీ బిజెపిపై నిప్పులు చెరిగారు.

సామ్యవాద,లౌకిక పదాలు తొలగించలేం

రాజ్యాంగపీఠిక పిటిషన్ల విచారణపై సుప్రీం తీర్పు



న్యూఢిల్లీ, జర్నలిస్ట్ ఫైల్ : రాజ్యాంగప్రవేశిక అంశంపై సోమవారం సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ప్రవేశికలో లౌకిక, సామ్యవాద పదాలు తొలగించాలని దాఖలయిన పిటిషన్లను కొట్టివేసింది. సుప్రీంప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్‌ఖన్నా జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం సోమవారం తీర్పు చెప్పింది. రాజ్యాంగ పీఠికలో సామ్యవాద, లౌకిక అనే పదాలను జోడిస్తూ 1976లో చేసిన 42వ సవరణను సవాల్‌చేస్తూ సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఆ పదాలను తొలగించాలని కోరుతూ బిజెపి నేత సుబ్రహ్మణ్య స్వామి తదితరులు ఈ పిటిషన్లు వేసారు. ఆ సవరణపై పార్లమెంట్‌లో చర్చ జరగలేదని వారు వాదించారు. అత్యవసర పరిస్థితి సమయంలో చేసిన ఈ సవరణల చట్టబద్ధతను వారు ప్రశ్నించారు. ఈపిటిషన్లపై వాదనలు విన్న సుప్రీంకోర్టు నవంబరు 22న తీర్పు రిజర్వుచేసి తాజాగా ఆపిటిషన్లను కొట్టి వేసింది. ఈపదాలకు వివిధ వివరణలున్నాయని వేరువేరుగా అన్వయించుకుం టున్నారని గత విచారణల్లో సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడింది. సోషలిజం అంటే అందరికీ సమాన అవకాశాలు ఉండాలని సమానత్వం అనే అంశాన్ని ప్రతిబింబిస్తుందని పిటిషనర్లు మరో విధంగాచూడకూడదని అప్పుడు వేరే అర్థం కూడా స్ఫురిస్తుందని అన్నారు. ఇక సెక్యూలర్ పదం కూడా ఇపుడు అం తేనని సుప్రీం ధర్మాసనంవ్యాఖ్యలు చేసింది. 1976 ఇందిరాగాంధీ ప్రభు త్వం 42వ రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగ పీఠికలో సెక్యూలరిస్టు సోష లిస్టు సమగ్రత పదాలను చేర్చారు. అయితే రాజ్యాంగ పీఠికలో సెక్యులర్, సోష లిస్టు అనే పదాలను జోడిస్తూ 1976లో చేసిన 42వ సవరణను సవాల్ చేస్తూ పిటిషనర్లు సుబ్ర హ్మణ్య స్వామి, విష్ణుశం కర్‌జైన్, బలరాం సింగ్, అశ్వినీకుమార్ ఉపాధ్యాయ్‌లు సర్వో న్నత న్యాయస్థానంలో సవాల్ చేసారు. రెండు పదాలను తొలగించాలని కోరారు.

1975 నుంచి 1977 మధ్య అత్యవసర సమయంలో జరిగిన సవరణ చట్టబద్ధతను వారు ప్రశ్నిం చారు. పిటిషన్లపై వాదనలు విన్న న్యాయ స్థానం ఈ పిటిషన్లను తోసిపుచ్చుతూ తీర్పు నిచ్చింది.

షిండేశివసేనలో చేరిన కాంగ్రెస్ రెబల్

ముంబయి, జర్నలిస్ట్ ఫైల్ : అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండేకు వ్యతిరేకంగా స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగిన కాంగ్రెస్ రెబెల్ మనోజ్‌షిండే ఎన్నికలు ముగిసిన వెంటనే శివసేన గూటికి చేరారు. షిండేచేతిలో ఓడిపోయిన మనోజ్‌షిండే ఇపుడు ఆయన సమక్షంలోనే శివసేన తీర్థం తీసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఏక్‌నాథ్‌షిండే కోప్రీ పచ్‌పఖడీ అసెంబ్లీ స్థానంనుంచి షిండేవర్గం సేన అభ్యర్థిగా బరిలోకి దిగారు. అయితే ఆస్థానంనుంచి మనోజ్‌షిండే కాంగ్రెస్ టికెట్ ఆశించారు. కానీ కాంగ్రెస్ పార్టీ ఇవ్వలేదు. దాంతో ఆయన స్వతంత్రునిగా బరిలో నిలిచారు. కాంగ్రెస్ పార్టీ ఆయనతో నామినేషన్ ఉపసంహరింపచేసేందుకు కృషిచేసినా వినలేదు. దాంతో పార్టీ ఆయన్ను ఆరేళ్ల పాటు సస్పెండ్ చేసింది. ఇక ఎన్నికల్లో ఆ నియోజకవర్గంనుంచి సీఎంఏక్‌నాథ్‌షిండే ఘన విజయం సాధించారు.

వాయుకాలుష్యం తగ్గేవరకూ నిబంధనలు సడలించలేం

ఢిల్లీ పరిస్థితిపై సుప్రీంకోర్టు తాజా ఆదేశాలు

న్యూఢిల్లీ, జర్నలిస్ట్ఫైల్ : దేశరాజధాని ఢిల్లీతోపాటు ఎన్సీఆర్‌పరిధిలో కాలుష్యం కట్టడికి అమలు చేస్తున్న గ్రేడెడ్ రెస్పాన్స్‌యాక్షన్‌ప్లాన్-4 ఆంక్షలను సడలించలేమని సర్వోన్నత న్యాయస్థానం ప్రకటించింది. గాలినాణ్యత మెరుగుపడేవరకూ ఆదేశాలు సడలించలేమని సుప్రీం స్పష్టంచేసింది. యాక్షన్‌ప్లాన్-4 అమలుతో నిర్మాణరంగంలో కార్మికులు పనులుకోల్పోయారని, ఈక్రమంలో వారికి ఊరట కలిగించేందుకు సెస్‌ను ఉపయోగించాలని, ఎన్సీఆర్‌పరిధిలోని రాష్ట్రాలకు సూచించింది. చాలామంది విద్యార్థులకు మధ్యాహ్నభోజనం అందడంలేదని, ఆన్‌లైన్ విద్యలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున విద్యాసంస్థలను పునఃప్రారంబించే అంశాన్ని పరిశీలించి చర్యలు తీసుకోవాలని సుప్రీం బెంచ్ ఆదేశించింది. కమిషన్ ఫర్ ఎయిర్‌క్వాలిటీమేనేజ్‌మెంట్ తక్షణ కార్యాచరణప్రారంభించాలని సూచించింది. ఢిల్లీలో వాయునాణ్యత స్వలనపంగా మెరుగుపడింది. అయితే చాలాప్రాంతాల్లో గాలి నాణ్యత సూచీ 300 కంటే ఎక్కువగా నమోదవుతున్నది. కాలుష్యం నేపథ్యంలో పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని 12వ తరగతి వరకూ అన్ని పాఠశాలలను మూసివేసారు. ప్రత్యామ్నాయంగా ఆన్‌లైన్ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. కాలుష్యానికి పొగ మంచుకూడా తోడుకావడంతో పరిస్థితి అధ్వాన్నంగా మారింది. ఈ క్రమంలో జనం శ్వాస తీసుకోడానికి సైతం ఇబ్బందిపడుతున్నారు. కాలుష్యనేపథ్యంలో ప్రజలు అత్యవసరం అయితేకాని బయటకు రావద్దని ఆదేశించారు. ఢిల్లీ పర్యావరణ అధికారులుసైతం మార్గదర్శకాలు జారీచేసారు. గ్లోవ్స్, మాస్కులు తప్పనిసరి అని ఆదేశించారు. ఢిల్లీ సరిహద్దుల్లో వాహనాల తనిఖీ ఉండాలని, బయటిప్రాంత కాలం చెల్లిన వాహనాలను అనుమతించవద్దని, భారత్-6 వాహనాలు మినహా మరే ఇతర వాహనాలు వద్దని అధికారులు హుకం జారీచేయడంతో సరిహద్దుల్లో భద్రత పటిష్టంచేసారు. అదేవిధంగా పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ సరిహద్దుల్లో కూడా ప్రజలను ఈ మంచుప్రభావం చలిపులి వణికిస్తోంది. గురుగ్రామ్‌లో కూడా ఇప్పటికే 12వ తరగతివరకూ క్లాసులను నిలిపివేసారు. అదేవిధంగా నోయిడా ప్రాంతంలో కూడా ఇదేపరిస్థితి నెలకొంది. యుపిసరిహద్దుల్లో ఉన ఘజియాబాద్‌ప్రాంతంలోనూ ఇదే పరిస్థితి ఉందని ఢిల్లీసరిహద్దులను మాత్రం పటిష్టంగా ఉంచాలని అధికారులతోపాటు సుప్రీంకోర్టుసైతం మార్గదర్శకాలు జారీచేసింది. అయినా కూడా ప్రతికూల వాతావరణపరిస్థితులు నెలకొంటుండటంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది.

పెళ్లికొడుకు మెడలోని కరెన్సీదండతో ట్రక్‌డ్రైవర్ మాయం

వెంబడించి మరీ దండను తెచ్చుకున్న వరుడు

మీరట్, జర్నలిస్ట్ ఫైల్ : రాష్ట్రంలోని మీరట్‌లో మరికొద్దిసేపట్లో పెళ్లి జరుగుతుందనగా ఒక విచిత్రమైన సంఘటన చోటుచేసుకుంది. వరుడు ఎంతో ఉత్సాహంగా గుర్రంపై ఊరేగింపుగా వేదిక వద్దకు బయలుదేరాడు. మెడలో కరెన్సీ దండలతో డప్పువాయిద్యాలు, డాన్సుల మధ్య ఎంతో ఉత్సాహంగా వెళుతున్న క్రమంలో ఊహించని అనుభవం ఎదురయింది. అటుగా వెళుతున్న ఒక మినీ ట్రక్కుడ్రైవర్ వరుడి మెడలోని కరెన్సీ మా

ఐపీఎల్‌లో ఐదుగురు ఆంధ్రా కుర్రాళ్లకు చోటు..

❍మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) : దుబాయ్ వేదికగా 2025 సంవత్సరానికి సంబంధించిన ఐపీఎల్ మెగా వేలం అట్టహాసంగా ముగిసింది. ఈ మెగా వేలంలో దేశంలోని యువ ప్లేయర్లకు భారీ డిమాండ్ పెరగడంతో కోట్లు కుమ్మరించి వారిని కొనుగోలు చేశారు. ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఐదుగురు కుర్రాలకు ఈ సంవత్సరం ఐపీఎల్ చోటు దక్కింది. వీరిలో వైజాగ్ కి చెందిన నితీష్ కుమార్ రెడ్డి గత మూడు సీజన్లుగా ఐపీఎల్ లో రాణిస్తుండగా.. అతను భారత జట్టుకు కూడా ఎంపికైన విషయం తెలిసిందే. నితీష్ తో పాటు ఈ మెగా వేలంలో షేక్ రషీద్, పైలా అవినాష్, త్రిపూర్ణ విజయ్, సత్యనారాయణ రాజులకు చోటు దక్కింది. దీంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన యువ ప్లేయర్లకు ఐపీఎల్ లో చోటు దక్కడంపై రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ట్విట్టర్ ద్వారా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన తన ట్వీట్‌లో ఐపీఎల్ జట్టుకు ఎంపికైన నితీష్ రెడ్డి, షేక్ రషీద్, పైలా అవినాష్, త్రిపూర్ణ విజయ్, సత్యనారాయణ రాజులకు హృదయపూర్వక అభినందనలు! వారి విజయానికి నా శుభాకాంక్షలను తెలియజేస్తున్నాను. వారు మనందరికీ గర్వ కారణంగా ప్రపంచ క్రికెట్ వేదికపై ప్రకాశవంతంగా మెరుస్తారని ఆశిస్తున్నాను. ఆట పట్ల వారి కృషి, అంకితభావం, అభిరుచి వారిని గొప్పగా నిలపాలి!" అని మంత్రి నారా లోకేష్ తన ట్వీట్ లో రాసుకొచ్చారు.

ఈ నెల 29న ఐసీసీ సమావేశం

❍టీమిండియాపై నిర్ణయం తీసుకునే అవకాశం!
❍పాకిస్థాన్ వేదికగా వచ్చే ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీ
❍షెడ్యూల్, వేదికల ఖరారుపై చర్చించనున్న ఐసీసీ

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్)భారత్ పై ఐసీసీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్న దానిపై సర్వత్రా ఆసక్తి మరి కొన్ని నెలల్లో ఛాంపియన్స్ ట్రోఫీ జరగనున్న నేపథ్యంలో, నవంబరు 29న అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) సమావేశం కానుంది. వచ్చే ఏడాది పాకిస్థాన్ లో జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్, వేదికల ఖరారు గురించి ఈ సమావేశంలో చర్చించనున్నారు.
ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి వేదికగా పాకిస్థాన్ ను గతంలోనే ఎంపిక చేశారు. అయితే ఈ టోర్నీలో పాల్గొనేందుకు పాకిస్థాన్ వెళ్లేది లేదని భారత్ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, ఈ నెల 29న జరిగే సమావేశంలో ఐసీసీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్న దానిపై ఆసక్తి నెలకొంది.

ఐదేళ్ల పుష్ప ప్రయాణం ముగిసింది

❍అల్లు అర్జున్ ప్రధాన పాత్రలో పుష్ప-2: ది రూల్
❍డిసెంబరు 5న వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్
❍చివరి రోజు.... చివరి షాట్... ఫొటో పంచుకున్న అల్లు అర్జున్

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ డిసెంబరు 5న 'పుష్ప 2: ది రూల్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. ఈ నేపథ్యంలో, అల్లు అర్జున్ సోషల్ మీడియాలో ఆసక్తికరంగా స్పందించాడు.
ఐదేళ్ల పుష్ప ప్రయాణం ముగిసిందని వెల్లడించాడు. పుష్పకు సంబంధించి చివరి రోజు... చివరి షాట్... ఎంత అద్భుతమైన ప్రయాణం అని పేర్కొన్నాడు. ఈ మేరకు చిత్రీకరణకు సంబంధించిన ఆన్ లొకేషన్ ఫొటోను కూడా పంచుకున్నాడు.
మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై అల్లు అర్జున్ హీరోగా, సుకుమార్ దర్శకత్వంలో వస్తున్న చిత్రం పుష్ప-2. ప్రస్తుతం ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ సినిమా సెన్సార్ వర్క్ జరగాల్సి ఉంది. త్వరలోనే ఫైనల్ కాపీ వస్తే సెన్సార్ కు పంపించనున్నారు. పుష్ప-2 చిత్రం ఆరు భాషల్లో ప్రేక్షకుల ముందుకు వస్తోంది.

రామ్‌గోపాల్ వర్మ కోసం ముమ్మరంగా గాలిస్తున్న పోలీసులు..

❍డిప్యూటీ సీఎం పవన్ సంచలన వ్యాఖ్యలు

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్): సంచలన దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ ఆచూకీ కోసం ఏపీలోని ప్రకాశం జిల్లా పోలీసులు రెండు రాష్ట్రాల్లో విస్తృతంగా గాలిస్తున్నారు. ఒక టీమ్ హైదరాబాద్ లోని రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో గాలిస్తుండగా.. మరో టీమ్ తమిళనాడు లోని కోయంబత్తూరు లో గాలిస్తోంది. ఈనెల 23న కోయంబత్తూరులో సినిమా షూటింగ్‌లో పాల్గొన్నట్లు సోషల్ మీడియాలో ఆర్జీవీ పోస్టు పెట్టగా.. ప్రకాశం జిల్లా ఎస్పీ కోయంబత్తూరు పోలీసుల సహకారం తీసుకుని ఆ ప్రాంతంలో తీవ్రంగా గాలిస్తున్నారు. కాగా, విచారణకు రావాలంటూ ఇప్పటికే రామ్‌గోపాల్ వర్మ కు పోలీసులు రెండు సార్లు నోటీసులు ఇచ్చారు. అయితే, ఆయన విచారణకు రెండు సార్లు గైర్హాజరయ్యారు. ఈ క్రమంలోనే ఆర్జీవీ అరెస్ట్ పై తాజాగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. రామ్‌గోపాల్ వర్మ విషయంలో పోలీసులు వాళ్ల పని వాళ్లు చేస్తారని అన్నారు. లాం అండ్ ఆర్డర్, హోం శాఖ లు తన దగ్గర లేవని కామెంట్ చేశారు. పోలీసుల తీరును సీఎం చంద్రబాబు, హోం మినిస్టర్ అనిత దృష్టికి తీసుకెళ్తానని పవన్ అన్నారు.

రాజ్యాంగంతోనే సామాజిక న్యాయం

❍ప్రపంచంలోనే గొప్ప లిఖితపూర్వక రాజ్యాంగం మనది
❍విభిన్న జాతులు, మతాలు, కులాల మనుగడ రాజ్యాంగ ఫలమే
❍రాజ్యాంగ దినోత్సవ వేడుకలో వక్తలు వ్యాఖ్య

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) : భారత రాజ్యాంగంతోనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని టీడీపీ నేతలు అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, జాతిపిత మహాత్మాగాంధీ, నందమూరి తారకరామారావు చిత్రపటాలకు నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న ఆమోదించిన రోజు. ప్రతియేటా ఈరోజును మనం రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నాం. మన రాజ్యాంగాన్ని మనం గౌరవించుకునే అవకాశం రావడం గర్వకారణంగా ఉంది. ప్రపంచంలోనే గొప్ప లిఖిత రాజ్యాంగంగా భారత రాజ్యాంగం ఉండడం మరో గర్వకారణం. భారత రాజ్యాంగం ఆమోదం పొంది నేటికి 75 ఏళ్లు పూర్తి అయింది. ఎందరో మేధావుల కృషితో సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా భారతావనిని నిలబెట్టేలా రాజ్యాంగాన్ని రూపొందించి, భారత ప్రజలకు స్వేచ్ఛా వాయువులను అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు.
దేశంలో ఎన్నో మతాలు, కులాలు, జాతులు కలిసి మనుగడ సాగిస్తున్నాయంటే అది రాజ్యాంగం గొప్పతనమేనని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యస్ఫూర్తిని కాపాడటంలో రాజ్యాంగం పాత్ర కీలకమని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రేరణతో 2015 నుంచి ఏటా రాజ్యాంగ దినోత్సవం నిర్వహిస్తున్నామని..దార్శనికుల త్యాగాలు, శ్రమ ఫలితంగా రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని గుర్తు చేశారు.
కార్యక్రమంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, దేవినేని ఉమామహేశ్వరరావు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు, లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు, ఏపీ బయోడైవర్సిటీ చైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్, వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ విజయ్ కుమార్, మాజీమంత్రి నెట్టెం రఘురాం, టీడీపీ మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు

ప్రజాదర్బార్‌లో అందిన సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

❍సమస్యల త్వరితగతిన పరిష్కారానికి మంత్రి చొరవ
❍47వ రోజు మంత్రి లోకేష్ ప్రజాదర్బార్ లో ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరణ

మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్): ప్రజాదర్బార్‌లో అందిన సమస్యల పరిష్కారానికి మంత్రి నారా లోకేష్ ప్రత్యేక కృషి చేస్తున్నారు. 47వ రోజు ప్రజాదర్బార్‌లో మంత్రి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల విజ్ఞప్తులను స్వీకరించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసి తక్షణ చర్యలు తీసుకునేందుకు ఆదేశాలు జారీ చేశారు.
నెల్లూరు జిల్లా ముత్తుకూరుకు చెందిన పూడిపర్తి గ్రామానికి చెందిన ఒక బాధిత కుటుంబం తమ స్థలాన్ని అక్రమంగా ఆక్రమించారంటూ ఫిర్యాదు చేయగా, దీనిపై తగిన న్యాయం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గుంటూరు జిల్లా నుంచి వచ్చిన సరిశెట్టి సాయి సునీత కుమారి తన తండ్రి గుండెపోటుతో మరణించిన తర్వాత కారుణ్య నియామకం కింద ఉద్యోగం పొందలేక పోయినందుకు ఫిర్యాదు చేయగా, పరిశీలించి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.
తణుకు ప్రాంతం నుంచి వచ్చిన తానేటి రాజేశ్వరి తనను లైంగికంగా వేధిస్తున్న సూపరిండెంట్‌పై చర్యలు తీసుకోవాలని కోరగా, దీనిపై విచారించి న్యాయం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే, సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గం నుంచి వచ్చిన ఒక వ్యక్తి తమ భూములను అక్రమంగా ఆక్రమించారంటూ ఆవేదన వ్యక్తం చేయగా, దానిపై తగిన న్యాయం చేస్తామని పేర్కొన్నారు.
ఇతర సమస్యలలో గుంటూరు మిర్చియార్డ్ కమీషన్ ఏజెంట్ లైసెన్సులు మంజూరు చేయడం, రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు భూ నిర్వాసితులకు న్యాయం చేయడం వంటి విజ్ఞప్తులు కూడా లభించాయి. ప్రతి సమస్యను జాగ్రత్తగా పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవడం ద్వారా సమస్యల పరిష్కారం కోసం తనదైన శైలిలో మంత్రి నారా లోకేష్ చొరవ చూపిస్తున్నారు.

టీడీపీ ప్రజా దర్బార్‌లో భూ సమస్యలపై వెల్లువెత్తిన ఫిర్యాదులు

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో మాజీ మంత్రి నెట్టెం రఘురాం, కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్ అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. అర్జీదారుల సమస్యలపై సంబంధిత అధికారులతో ఫోన్లు చేసి సమస్యల పరిష్కారానికి ప్రయత్నించారు.
కాకుమాను మండలం తెలగాయపాలెం నుంచి బాపట్లకు వెళ్లి జీవనోపాధి కోసం స్థిరపడిన చామర్తి స్వామి తమ భూమి మల్లంపాటి నాగేశ్వరరావు అనే వ్యక్తి దొంగ పత్రాలు సృష్టించి ఆక్రమించాడని ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూమిని కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.
ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మండలం గంపలగూడెం గ్రామానికి చెందిన మరీదు నాగేశ్వరరావు తనపై వైసీపీ నాయకులు అక్రమ కేసులు పెట్టి తన పురుగుమందుల షాప్‌ను సీజ్ చేసి జీవనాధారాన్ని దెబ్బతీశారని, షాప్‌ను తిరిగి తెరవించి తనకు న్యాయం చేయాలని కోరారు.
నందిగామకు చెందిన చిన్న అంకయ్య ప్రకాశం జిల్లా నుంచి వ్యాపారం కోసం నందిగామకు వెళ్లగా తమ భూమిని మాదాల శ్రావణి అనే మహిళ తన పేరుపై మార్చుకుందని, దీనికి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.
కడప జిల్లా సిద్ధవటం వెంకటాయపల్లె గ్రామానికి చెందిన జ్యోతి దానమ్మ కోర్టు తీర్పు తమకు అనుకూలంగా వచ్చినప్పటికీ అధికారులు భూమికి పట్టా ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని, తమకు న్యాయం చేయాలని కోరారు.
గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన గట్టికొప్పులు కుమారి గత టీడీపీ ప్రభుత్వంలో ఒంటరి మహిళా పింఛన్ పొందుతున్నప్పటికీ వైసీపీ ప్రభుత్వంలో తన పింఛన్ నిలిపివేసిందని, దయచేసి తన పింఛన్ తిరిగి ప్రారంభించాలని కోరారు.
పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన ఉప్పు తోళ్ల నాగేశ్వరరావు ముటుకూరు గ్రామంలో తమ తాతల నుండి వారసత్వంగా వచ్చిన భూమిని చల్లా రాఘవులు అక్రమంగా ఇతరులకు అమ్మాడని, తన భూమిని తిరిగి తనకు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.
ప్రకాశం జిల్లా కంభం మండలం తురిమెళ్ల గ్రామానికి చెందిన చాపా గాలిరెడ్డి తన భూమికి సంబంధించిన అన్ని పత్రాలు ఉన్నప్పటికీ అధికారులు ఆన్‌లైన్‌లో నమోదు చేయకుండా ఇబ్బంది పెడుతున్నారని, భూమిని తన పేరుపై నమోదు చేయాలని కోరారు.
కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గానికి చెందిన బోయ కాశీనాథ్ తనకు పిత్రార్జితంగా సంక్రమించిన పొలాన్ని హనుమంతు అనే వ్యక్తి ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నాడని, అతనిపై చర్యలు తీసుకుని తన భూమిని రక్షించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజల సమస్యలు స్వీకరించి వాటి పరిష్కారానికి టీడీపీ నేతలు కృషి చేస్తూ హామీ ఇచ్చారు.

108 సర్వీసెస్ సమ్మె వాయిదా

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) : ఆంధ్రప్రదేశ్ 108 సర్వీసెస్ కాంటాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ (H-138) ప్రకటించిన సమ్మె వాయిదా పడింది. 2024 నవంబర్ 25 నుంచి సమ్మె ప్రారంభించాలని నిర్ణయించినప్పటికీ, నేడు వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ప్రత్యేక చీఫ్ సెక్రటరీ యం.టి. కృష్ణబాబు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో నిర్వహించిన సుదీర్ఘ చర్చల తర్వాత సమస్యలు పరిష్కారం దిశగా అడుగులు పడడంతో సమ్మెను వాయిదా వేయాలని యూనియన్ నిర్ణయించింది.
చర్చలలో డా. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ఇంచార్జీ సీఈఓ మంజుల, అదనపు సీఈఓ అప్పారావు, 108 నోడల్ ఆఫీసర్ డా. మురుగప్ప పాల్గొన్నారు. సమ్మె నోటీసులో ఉన్న ప్రధాన అంశాలపై అంగీకారం కుదురడంతో, ఆ అంశాలను వ్రాతపూర్వకంగా మినిట్స్ రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా సంఘం గౌరవ అధ్యక్షులు ఎ.వి. నాగేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షులు బల్లి కిరణ్ కుమార్, జనరల్ సెక్రటరీ కె.వి.వి. నరసింహారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ అర్. శ్రీనివాస్, అసోసియోట్ ప్రెసిడెంట్ యన్. మహేష్, ట్రెజరర్ యం. శ్రీనివాస్ తదితరులు చర్చల్లో పాల్గొన్నారు. సమ్మెను వాయిదా వేసిన సందర్భంగా, తమ ఆందోళనకు మద్దతు తెలిపిన వివిధ రాజకీయ పార్టీలు, ట్రేడ్ యూనియన్లు, వైద్య సంఘాలు, మీడియా మిత్రులు, పోలీసు అధికారులు, ప్రభుత్వ అధికారులకు యూనియన్ కృతజ్ఞతలు తెలిపింది.

రైతు సేవా కేంద్రాలను పరిశీలించిన మంత్రి నాదెండ్ల

❍కృష్ణా జిల్లాలో మంత్రి నాదెండ్ల పర్యటన
❍4.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్టు వెల్లడి
❍24 గంటల్లోపు నగదు జమ చేసేలా సంస్కరణలు తీసుకొచ్చామని వివరణ

కృష్ణా జిల్లా (జర్నలిస్ట్ ఫైల్) : కృష్ణా జిల్లా కంకిపాడు మండలం లో పునాదిపాడు, కోలవెన్నురైతు సేవా కేంద్రాలను ఈ రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహారం, పౌరసరఫరాల శాఖ మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులతో కలిసి పరిశీలించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ధాన్యం కొనుగోలు విషయంలో గత సంవత్సరంతో పోల్చుకుంటే కనీవినీ ఎరుగని రీతిలో ఈ సంవత్సరంలో నాలుగు లక్షల 50 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయడం పూర్తయిందని వెల్లడించారు. వర్షాలు, తుపాను వచ్చే పరిస్థితి కనపడటం వల్ల రైతులు ఆవేదన చెందుతున్న సందర్భంలో మిల్లుల వద్దకు హడావిడిగా తరలించే ప్రయత్నంలో గోతాలు కానివ్వండి, లారీ ట్రాన్స్ పోర్ట్ కానివ్వండి... ఈ సమస్యలు అధిగమించడానికి అధికారులకు కొన్ని సూచనలు ఇచ్చినట్టు తెలిపారు.
కచ్చితంగా రైతుకు ప్రాధాన్యమిచ్చి వారి కోరిన విధంగా వారికి అందుబాటులో దగ్గరలో ఉన్న మిల్లులకు తీసుకువెళ్లే వెసులుబాటు కల్పించామని నాదెండ్ల చెప్పారు. కృష్ణాజిల్లా, ఎన్టీఆర్ జిల్లా ఎక్కడైతే ధాన్యం కొనుగోలు చేస్తున్నామో వారికి ఎక్కడా ఇబ్బంది కలగకుండా 24 నుంచి 48 గంటల్లోపే కల్లాల దగ్గర ఉన్న ధాన్యం మిల్లుల వద్దకు తీసుకెళ్లే ఏర్పాట్లు చేయడానికి యంత్రాంగం సిద్ధంగా ఉందని వివరించారు.
"ధాన్యం కొనుగోలు అవ్వగానే 24 గంటల్లోపు రైతు ఖాతాల్లో జమ అయ్యే విధంగా ఏర్పాటు చేసి కొన్ని సంస్కరణలను తీసుకొచ్చాం. ఇంకా చేయాల్సింది చాలా ఉంది. మన రాష్ట్రంలో అనేకమంది కౌలు రైతులు కాబట్టి వారికి నష్టం కలగకుండా చూసే బాధ్యత మాపై ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో, కౌలు రైతుల విషయంలో పవన్ కళ్యాణ్ రాష్ట్రవ్యాప్తంగా చేసిన కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకుని, ప్రతి రైతుని ఆదుకునే విధంగా ధాన్యం కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సిద్ధంగా ఉంది" అన్నారు.
అనంతరం కంకిపాడు మండలం దావులూరు గ్రామంలోని బాలాజీ రైస్ మిల్ మంత్రి సందర్శించారు. అక్కడ రైతు సమస్యలను విన్న మంత్రి.... రైస్మిల్ యజమానులు రైతులకు సహకరించాలన్నారు.

శ్రీశైలం పోలీస్ స్టేషన్ లో హోం మంత్రి అనిత ఆకస్మిక తనిఖీ

శ్రీశైలం (జర్నలిస్ట్ ఫైల్) : ప్రముఖ పుణ్య క్షేత్రం శ్రీశైలం దేవస్థానం పరిధిలోని పోలీస్ స్టేషన్ ను ఏపీ హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్లో సీసీ కెమెరాల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది వివరాలు.. రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ యుగంధర్ బాబు శ్రీశైలం ఘాట్ రోడ్ లో ట్రాఫిక్ సమస్యను హోం మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సాక్షి గణపతి, హఠకేశ్వరం పాలధార, పంచదార వద్ద ట్రాఫిక్ సమస్యలు, టోల్‌గేటు మార్పు వంటి సమస్యలను హోం మంత్రికి వివరించారు. వాటిపై అటవీశాఖ, పోలీసు, దేవాదాయ శాఖ అధికారులతో సమీక్ష చేసి ట్రాఫిక్ సమస్య పరిష్కరిస్తామని హోం మంత్రి హామీ ఇచ్చారు. ఘాట్ రోడ్డు ఫోర్ లైన్ చేస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. వన్యప్రాణుల రాకపోకలకు సంబంధించి రోడ్డు విస్తరణలో అటవీ శాఖ నుంచి ఎదురయ్యే ఇబ్బందులు వంటి అంశాలపై ఆయా శాఖలతో చర్చిస్తామన్నారు.

టాలీవుడ్‌లో విషాదం... ప్రముఖ లిరిక్ రైటర్ కులశేఖర్ కన్నుమూత!

❍గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కులశేఖర్
❍హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి
❍మొదట జర్నలిస్టుగా తన కెరీర్‌ను ప్రారంభించిన కులశేఖర్
❍'చిత్రం' సినిమా ద్వారా పాటల రచయితగా పరిచయం
❍జయం, భద్ర, సంతోషం, వసంతం, సుబ్బు తదితర చిత్రాలకు పాటలు రాసిన రచయిత

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) టాలీవుడ్‌లో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ లిరిక్ రైటర్ కులశేఖర్ (53) హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కులశేఖర్ చికిత్స పొందుతూ మంగళవారం నాడు తుది శ్వాస విడిచారు. పాటల రచయితగా ఓ వెలుగు వెలిగిన ఆయన తర్వాతి రోజుల్లో మానసికంగా చాలా కుంగిపోయారు.
విశాఖపట్నంకు చెందిన కులశేఖర్ మొదట హైదరాబాద్‌లో జర్నలిస్టుగా తన కెరీర్‌ను ప్రారంభించారు. ఆ తర్వాత లిరిక్ రైటర్‌గా మారారు. సిరివెన్నెల సీతారామశాస్త్రి వద్ద శిష్యరికం చేయడం ద్వారా సినిమా పాటలకు సంబంధించిన మెళకువలు తెలుసుకున్నారు. ప్రముఖ డైరెక్టర్ తేజ దర్శకత్వంలో వచ్చిన 'చిత్రం' సినిమా ద్వారా పాటల రచయితగా పరిచయమయ్యారు.
ఆ తర్వాత 'జయం', 'నువ్వు నేను', 'భద్ర', 'సంతోషం', 'ఔనన్నా కాదన్నా', 'వసంతం', 'రామ్మా చిలకమ్మా', 'వసంతం', 'మృగరాజు', 'సుబ్బు', 'సైనికుడు' వంటి చిత్రాల్లో సూపర్‌హిట్ పాటలు రాశారు. కానీ, ఆ తర్వాత ఆయన కెరీర్ అనుకున్న విధంగా సాగలేదు. దాంతో మానసికంగా కులశేఖర్ కుంగిపోయారు. ఓ రకమైన మానసిక రుగ్మత కారణంగా దొంగతనాలు కూడా చేసినట్టు వార్తలు వచ్చాయి. దీనికి సంబంధించిన కేసుల్లో పలుమార్లు జైలుకి కూడా వెళ్లొచ్చారు.
గత కొన్నేళ్లుగా పెద్దగా సినిమా పాటలు రాయలేదు. బయట కూడా కనిపించలేదు. అలాంటిది ఇప్పుడు ఆయన చనిపోయారని తెలిసి సినీ పరిశ్రమకు చెందినవారు సంతాపం తెలియజేస్తున్నారు. కాగా, కులశేఖర్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467